
అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర
అటల్ ఆశయం - మోదీతో సుసాధ్యం
భారతరత్న, గొప్ప రాజనీతిజ్ఞుడు, మాజీ ప్రధానమంత్రి
స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి గారి
విగ్రహ ఆవిష్కరణ
తేది: 15-12-2025, సోమవారం సాయంత్రం
వేదిక: క్విస్ ఇంజనీరింగ్ కాలేజి రోడ్ జంక్షన్, పాత బైపాస్ రోడ్,
సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ దగ్గర, ఒంగోలు.
ప్రకాశం జిల్లా ప్రజలందరికీ మా ఆహ్వానము భారతీయ జనతా పార్టీ
నాయకులు కార్యకర్తలకు మరియు కూటమి లోని నాయకులు
కార్యకర్తలు అందరూ ఈ విగ్రహ ఆవిష్కరణకు విచ్చేసి
కార్యక్రమమును జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము
డాక్టర్ ఎన్ సూర్య కళ్యాణ్‌చక్రవర్తి
బిజెపి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సెల్ఫ్ కో- కన్వీనర్

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

బాపట్ల, మేజర్‌న్యూస్: వేరికోస్ వీన్స్ వ్యాధి వలన ఎవరు భయపడవద్దు అని ఏషియన్ వాస్క్యులర్ హాస్పిటల్ డాక్టర్ స్వాతి అన్నారు. ఆదివారం పట్టణంలోని విజయలక్ష్మీపురం రోటరీ కళ్యాణ మండపం నందు ఉచిత వేరికోస్ వీన్స్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం సుశ్రుత ఫౌండేషన్ ఏషియన్ వాస్క్యులర్ హాస్పిటల్ హైదరాబాద్, రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల, సుశ్రుత ఫౌండేషన్ ఏషియన్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషదాయకం అన్నారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 170 మంది పేషెంట్లకు డాక్టర్ స్వాతి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసినటువంటి మందులను ఉచితంగా ఇస్తూ మెరుగైన



వైద్యం కోసం హైదరాబాద్ రావాలన్నారు. హాస్పటల్ కు వచ్చే వారి కోసం ఉచితంగా బస్సును కూడా బుధవారం ఏర్పాటు చేస్తామని వారు తెలియజేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా రూ 5 వేలు విలువచేసే రక్త పరీక్షలు చేస్తారన్నారు. అనంతరం డాక్టర్ స్వాతి మాట్లాడుతూ వేరికోస్ వ్యాధి అనేది సహజంగా చెడు రక్తం నరాల్లో ఉండేవారికి, ఎక్కువగా నిలబడే వారికి, ఎక్కువగా కూర్చునే వారికి వస్తుందని దీనికి ఎవరో భయపడవలసిన అవసరం లేదని అందుబాటులో వైద్యం ఉన్నదని ఆమె తెలిపారు. మెడికల్ క్యాం పు చైర్మన్ టి మల్లికార్జునరావు, రోటరీ కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, రోటరీ సీనియర్ సభ్యులు ఎస్. రమేష్ బాబు, ఇ. హరిబాబు, రామ సుబ్బారావు, జె వి కృష్ణారావు, తోట కృష్ణమూర్తి, సుధీర్ కుమార్, టి సుబ్బారావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మండల కేంద్రమైన అమృతలూరు గ్రామానికి చెందిన కొత్తపల్లి రవితేజ అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు. చికిత్స కోసం అయిన బిల్లును వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో అమృతలూరు గ్రామం కొత్తపల్లి రవితేజ కు రూ.650683 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి చెక్కు రూపం లో మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు ఆదివారం అందించారు.



## క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని బ్రెడ్లు పంపిణీ

చీరాల, మేజర్‌న్యూస్:చీరాల మండలం తోటవారిపాలెం స్ట్రెయిట్ కట్టపై మహిళమ్మ తల్లులతో కలిసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చీరాల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబు సూచనలతో, చీరాల నియోజకవర్గం మేధావుల సంఘం అధ్యక్షుడు తేళ్ల రాంబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తేళ్ల రాంబాబు మాట్లాడుతూ క్రిస్మస్ అంటే ప్రేమ, సంతోషం, ఒకరినొకరు ప్రేమతో పలకరించుకోవడమేనని తెలిపారు. ఇదే నిజమైన క్రిస్మస్ అని పేర్కొన్నారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో క్రీస్తు పరిశుద్ధ లోథరన్ దేవాలయం ప్రాంగణంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సెమీ క్రిస్మస్ లో స్థానిక గురు మండల అధ్యక్షులు రెవరెండ్ శశికాంత్ దేవుని సందేశము వినిపించారు. ఈ కార్యక్రమంలో అనిల్ ప్రభు పాస్టర్ ,కిరణ్ కుమార్,శ్యామ్, చెంచయ్య,శేఖర్ బాబు, దైవ సేవకులు ఏ ఈ ఎల్ సి డెలిగేట్స్ కే పద్మారావు, డి దావీదు, సంఘ సమాజం సండే స్కూల్ పిల్లలు, యూత్ సెమీ క్రిస్మస్ లో పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాముల ఇరుముడిలో ఎమ్మెల్యే ముత్తుముల

రాచర్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాచర్ల గ్రామంలోని శ్రీఅయ్యప్ప స్వామి వారి ఆలయంలో అయ్యప్ప దీక్షదారు రాచర్ల మేజర్ న్యూస్ల ఇరుముడి కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. మొదటగా స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప ఇరుముడి స్వాములకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విశిష్ట సేవా రత్న అవార్డుకు దోవా రమేష్

రేపల్లె, మేజర్‌న్యూస్: గత 20 సంవత్సరాలుగా పాత రేపల్లె తాలూకా ప్రాంతంలో రేపల్లె డివిజన్ దళిత అంబేద్కర్ యువజన సమాఖ్య అధ్యక్షులుగా మాల మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గా అనేక సాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తూ2024 అసెంబ్లీ ఎన్నికల్లో జైభీమ్ రావ్ భారత్ పార్టీ తరపున రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేసిన న్యాయవాది దోవా రమేష్ రాంజీ కు ఆదివారం గుంటూరు లో నిర్వహించిన మాలల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశిష్ట సేవా రత్న అవార్డుతో మాల మహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకటరావు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్ మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ చేతుల మీందగా ప్రధానం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జాతి ఔన్నత్యం కోసం కృషి చేస్తున్నటువంటి వ్యక్తులను సత్కరించడంలో భాగంగా రమేష్ రాంజీ



సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. అవార్డు గ్రహీత రమేష్ రాంజీ మాట్లాడుతూ అంబేద్కర్ పేరిట అవార్డును అందుకోవడం సమాజ హితం పట్ల నాపై మరింత బాధ్యతను పెంచుతుందని, అవకాశము ఉన్నంతవరకు దళిత జాతి అభ్యున్నతి కోసం పాటుపడతానని పేర్కొన్నారు. అవార్డుకు ఎంపిక కావడం పట్ల న్యాయవాదులు దళిత సంఘాల ప్రతినిధులు రమేష్ రాంజీ కి అభినందనలు తెలియజేశారు.



## దుర్గమ్మ వద్దకు భవాని స్వాములు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: భవాని మాల ధరించి మం డల కాలం పూర్తి అవ్వడంతో కర్లపాలెం మండలం చింతా యపాలెం గ్రామ సర్పంచ్ పీఠా శ్రీనివాసరావు స్వామి ఆధ్వర్యంలో 20 మంది భవానీ స్వాములు విజయవాడ కనకదు ర్గమ్మ ఆలయంలో విడిముళ్ల సమర్పించేందుకు బయలు దేరారు.

## హాస్టల్‌లో చైర్మన్ కుమార్తె జన్మదిన వేడుకలు





దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్నంలోని ప్రభుత్వ హాస్టల్‌లో దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావుల కుమార్తె మన్విత శివ సాయి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఎటువంటి హంగు ఆర్భాటాలకు తావు లేకుండా మన్విత జన్మదిన వేడుకలను హాస్టల్‌లో విద్యార్థులతో కలసి చైర్మన్ దంపతులు నిర్వహించారు. హాస్టల్ విద్యార్థుల నడుమ దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్ దంపతులు కేక్ కట్ చేసి మన్విత శివ సాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ ను విద్యార్థులకు పంచిపెట్టారు. హాస్టల్లోని విద్యార్థులకు ఏఎంసీ చైర్మన్ దంపతులు చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని హాస్టల్లో ఉండే విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ చేశారు. ఎటువంటి అంగు ఆర్భాటాలకు పోకుండా డబ్బును వృధా చేయకుండా పేద విద్యార్థులకు చలికాలంలో ఉపయోగపడే స్వెటర్లను ఏఎంసీ చైర్మన్ దంపతులు అందం చేయటం అభినందనీయమన్నారు. ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావుల సేవా నేరతని నిరతిని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దంపతులతో పాటు మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తహసిల్దార్ ఎం.శ్రావణ్ కుమార్, ఎస్సై ఎం.మురళి, మున్సిపల్ కమిషనర్ వై.మహేశ్వరరావుతోపాటు పలువురు అభినందించారు.



## అథ్లెటిక్స్ నడక పందెంలో గెలుపొందిన బండి శ్రీనివాసరావు

బాపట్ల, మేజర్‌న్యూస్: 7 వ ఏపీ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో రెండవ రోజు ఆదివారం జరిగిన5 కిలోమీటర్లు 50 నుంచి 55 సంవత్సరాలస్టేట్ నడక పోటీల్లో బాపట్లకు చెందిన బండి శ్రీనివాసరావు మొదటి బహుమతి గెలుపొందగా, రెండవ బహుమతి గుంటూరుకు చెందిన కె గెలుపొ టందారు, మూడో బహుమతి బాపట్ల కు చెందిన సాంబశివరావు గెలుపొందారు. గెలుపొందిన వారికి ఏపీ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తరపున బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి, నిన్న జరిగిన పరుగు పందెంలో రెండవ బహుమతి పొందిన బండి శ్రీనివాసరావును అభిమానులు మనస్ఫూర్తిగా అభినందించారు. ఇలాంటి బహుమతులు మరెన్నో గెలుపొందాలని కోరారు.

## ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

కొల్లూరు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతంలో ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటుచేసి విద్యార్థులకు విద్యను అందిస్తున్న స్కూల్ డైరెక్టర్ టి నవీన్ పాల్ అభినందనీయమని మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్క ఆనంద్ బాబు అన్నారు. శనివారం పాఠశాల సెమీ క్రిస్మస్ వేడుక లలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. చక్కని వాతావరణం లో ఇంగ్లీష్ మీడియం పై పట్టు




సాధించే విధంగా విద్యార్థులకు స్కూల్ లెవెల్ నుండి పునాది వేసే విధంగా విద్యా బోధన చేస్తున్నారన్నారు. ఎల్కేజీ విద్యార్థినితో పవర్ ప్రజెంటేషన్ ఇంగ్లీష్ మీడియంలో మాట్లాడటం ఎంతో ఆనంద దాయకంగా ఉందన్నారు. విద్యార్థులచే నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆ కట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే ఆనంద్ బాబుకు ఆయన ఫోటో చిత్రపటాన్ని అంద చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ తెనాలి నవీన్ పాల్, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, ప్రిన్సిపాల్ అనిత కుమారి రాజన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
సోమవారం 15 డిసెంబరు 2025
పేజీలు 8



# జాతీయ రహదారి.. తీర ప్రాంతాలే టార్గెట్

- చీరాల-వేటపాలెంలో మండలాల్లో అక్రమ వెంచర్ల దందా
- ఎన్‌హెచ్ వెంట పంట భూముల మార్పిడి
- బీచ్ వ్యూ పేరుతో తీరం వెంబడి ప్లాట్లు
- సిఆర్‌జెడ్ నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘన
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల నిర్లక్ష్యం
- కాల్వలు, ప్రభుత్వ భూములు కబ్జా
- మౌనం వహిస్తున్న అధికారులు

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల జిల్లా చీరాల-వేటపాలెం మండలాల్లో జాతీయ రహదారి వెంట వ్యవసాయ భూములు, అలాగే సముద్ర తీరానికి ఆనుకుని ఉన్న భూములే ప్రధాన లక్ష్యంగా అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్ల దందా విస్తరిస్తోంది. ఎన్‌హెచ్ సమీపంలోని విలువైన పంట భూములను చదును చేసి, రెవెన్యూ, పంచాయతీ, అనుమతులు లేకుండానే లేఅవుట్లు వేసి ప్లాట్ల విక్రయాలు యథేచ్ఛగా జరుపుతున్నారు. మరోవైపు తీరప్రాంతాల్లో బీచ్ వ్యూ, టూరిజం అభివృద్ధి పేరుతో భూముల దోపిడీ కొనసాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయ రహదారి అభివృద్ధి, భవిష్యత్తు మౌలిక వసతుల పేరుతో భూముల ధరలు భారీగా పెరుగుతాయంటూ ప్రచారం చేస్తూ సాగుకు అనువైన వ్యవసాయ భూములను అక్రమంగా ప్లాట్లుగా మార్చుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో పాత సాగునీటి కాల్వలు పూడ్చివేయడం, పంట భూముల మధ్య అక్రమ రహదారులు వేయడం వల్ల సహజ నీటి ప్రవాహం తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో నీరు నిలిచి పంట నష్టంతో పాటు వరద ముప్పు పెరిగే పరిస్థితి ఏర్పడుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక సముద్ర తీరానికి ఆనుకుని ఉన్న అనేక ప్రాంతాలు కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సిఆర్‌జెడ్) పరిధిలోకి వస్తున్నప్పటికీ, ఆ నిబంధనలను పూర్తిగా విస్మరించి అక్రమ లేఅవుట్లు వేస్తున్నారని తెలుస్తోంది. సిఆర్‌జెడ్ పరిధిలో భూమి వినియోగ మార్పులు, నిర్మాణాలకు కఠిన నిషేధాజ్ఞలు ఉన్నా, వాటిని పక్కనపెట్టి తాత్కాలిక రహదారులు, విద్యుత్ స్తంభాలు, బోర్లు ఏర్పాటు చేసి చట్టబద్ధత ఉన్నట్లుగా చూపుతూ ప్లాట్లు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీని వల్ల తీరం పర్యావరణం, సహజ ఇసుక గుట్టలు, నీటి ప్రవాహ వ్యవస్థ తీవ్ర ప్రమాదంలో పడుతోందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ అక్రమ వెంచర్లపై ఫిర్యాదులు ఉన్నప్పటికీ రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్న విమర్శలు వివవస్తున్నాయి. వ్యవసాయ భూముల వినియోగ మార్పులకు అవసరమైన



అనుమతులు లేకుండానే భూముల స్వరూపం మారుతున్నా, రెవెన్యూ రికార్డుల్లో మార్పులు జరగకపోవడం, ప్రభుత్వ భూములు, సాగునీటి కాల్వలపై అక్రమ ఆక్రమణలు జరిగినా చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇదే సమయంలో రిజిస్ట్రేషన్ శాఖ పాత్రపై కూడా అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. లేఅవుట్ అనుమతులు, సిఆర్‌జెడ్ క్లియరెన్స్, ల్యాండ్ యూజ్ కన్వర్షన్ లేకున్నప్పటికీ, భూములను వ్యవసాయ భూములుగా చూపిస్తూ విడి సర్వే నంబర్ల పేరిట వరుసగా రిజిస్ట్రేషన్లు జరగడం ఈ దందాకు బలం చేకూర్చుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చట్టప్రకారం అనుమతుల్లేని లేఅవుట్లలో ప్లాట్ల విక్రయాలు, రిజిస్ట్రేషన్లు జరగకూడదన్న నిబంధనలు ఉన్నా, అవి అమలు కావడం లేదన్నది వాస్తవం. న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇలాంటి అక్రమ వెంచర్లలో జరిగిన రిజిస్ట్రేషన్లు భవిష్యత్‌లో రద్దయ్యే అవకాశం ఉందని, అప్పుడు ప్లాట్లు కొనుగోలు చేసిన సాధారణ ప్రజలే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. నిర్మాణ అనుమతులు, రహదారి అనుసంధానాలు, మౌలిక వసతుల విషయంలో తీవ్రమైన చట్టపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు, సాగునీటి కాల్వల మీదుగా రహదారులు వేసి ప్లాట్లు పంచిన ఘటనలు వెలుగులోకి రావడం పరిస్థితి తీవ్రతను చాటుతోంది. సహజ నీటి మార్గాలు మూసుకుపోవడం వల్ల వర్షాకాలంలో వరద ముప్పు పెరిగే ప్రమాదం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫిర్యాదులు ఉన్నప్పటికీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, పంచాయతీ, పర్యావరణ శాఖల మధ్య సరైన సమన్వయం లేకపోవడం వల్లే అక్రమ వెంచర్లు అడ్డుకట్ట లేకుండా విస్తరిస్తున్నాయని గగ్గోలు పెడుతున్నారు. అధికారుల మౌనం ఈ అక్రమ దందాకు రక్షణగా మారుతోందన్న విమర్శలు ప్రజల్లో వ్యక్తం చేస్తున్నారు. చీరాల-వేటపాలెం మండలాల్లో జాతీయ రహదారి వెంట ఉన్న వ్యవసాయ భూములు, తీరప్రాంతాల్లో సిఆర్‌జెడ్ పరిధిలో ఉన్న భూములపై ఏర్పడిన అనుమతుల్లేని లేఅవుట్లను వెంటనే రద్దు చేసి, ప్లాట్ల విక్రయాలు, రిజిస్ట్రేషన్లపై తక్షణ నిషేధం విధించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడిన వెంచర్ నిర్వాహకులతో పాటు, వారికి సహకరించిన రెవెన్యూ-రిజిస్ట్రేషన్ శాఖల అధికారులపై కూడా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేకపోతే రానున్న రోజుల్లో చీరాల-వేటపాలెం ప్రాంతాలు వ్యవసాయ, పర్యావరణ, భూవివాద సంక్షోభంలో చిక్కుకునే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అమరజీవుల ఆశయాలే కూటమి లక్ష్యం

## ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: తెలుగు రాష్ట్ర అవతరణకు ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావి తరాలకు అందించే దిశగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. అమరావతిలో 6 ఎకరాలు 80 సెంట్ల విస్తీర్ణంలో నిర్మించనున్న అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం, 58 అడుగుల కాంస్య విగ్రహం, ఆధునిక లైబ్రరీ నిర్మాణానికి సంబంధించి చీరాలలో చర్చా వేదిక నిర్వహించారు. అమరజీవి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరాల పట్టణంలోని ఎన్‌విఎస్ అండ్ ఎస్‌జీఆర్‌విఎస్ కళ్యాణ ఆర్యవైశ్య మండపంలో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న చర్చా వేదికలలో భాగంగా నిలిచింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ అమరజీవుల త్యాగాలను గౌరవించే విధంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, పొట్టి శ్రీరాములు స్మృతి వనం-లైబ్రరీ ప్రాజెక్టుకు ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి సహకారం అందుతుందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో స్మారక నిర్మాణాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని, ఈ స్మృతి వనం యువతకు దేశభక్తి, సేవా భావం పెంపొందించే కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ అధ్యక్షులు డూండి రాకేష్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సూచనలకు అనుగుణంగా అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చర్చా వేదికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, ఆర్య వైశ్య ప్రముఖులు మామిడిపాక హరిప్రసాద్‌రావు, కొత్త మాసు శివ రంగనాయకులు, తులా బంధు సురేష్, చంద్రశేఖర్, మంచికంటి వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.








# భవిష్యత్తులో 'డిజేఆర్' ట్రస్ట్ విస్తృత సేవలు

**ఒంగోలులో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన**

**1500 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు, కళ్ళ జోళ్ళు**

**వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సేవలో 'డిజేఆర్' ట్రస్ట్ ఎళ్లప్పుడూ ముందుంటుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. డిజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా. అగర్వాల్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం నగరంలోని సంతపేట సాయిబాబా దేవస్థానంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 1500 మందికి ఉచిత కంటి పరీక్షలు చేశారు. మందులు, ఉచిత కళ్లజోళ్లు ఇవ్వటం జరిగింది. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ డీజేర్ ట్రస్ట్ పేదలకు సేవచేయడానికి ముందుంటుందన్నారు. కంటి శుక్లాలు నిర్ధారించబడిన వాళ్ళకి ఎన్టిఆర్ వైద్యసేవ కార్డు ద్వారా ఉచిత కంటి ఆపరేషన్లు చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగర్వాల్ హాస్పిటల్ డా.సాయి యశ్వంత్, డా.లక్ష్మీ శిరీష, వి.జయకుమార్ రెడ్డి, దేవస్థానం నిర్వాహకులు చెంచల్‌రావు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com





## వంగవీటికి స్వాగతం పలికిన గొట్టిపాటి లక్ష్మి దంపతులు

దర్శి, మేజర్‌న్యూస్: విజయవాడ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే, రంగా మిత్రమండలి నాయకుడు వంగవీటి రాధాకి దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత్ సాగర్‌లు సాదరంగా స్వాగతం పలికారు. ఎల్.పి రోడ్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని కొద్దిసేపు రాష్ట్ర రాజకీయాలు, కూటమి ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి – సంక్షేమం, ప్రజల సమస్యలపై చర్చించారు. దర్శి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై రాధా తో కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా రాధా మాట్లాడుతూ కాపు యువత తనకు చెబుతున్నారని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఎప్పుడూ ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల కోసం పనిచేస్తున్నారని మంచి పేరు తెచ్చుకున్నారని చెప్పారని ఈ సందర్భంగా రాధా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా, కర్ల శ్రీను, వాసు, కనకం శ్రీనివాసరావు, నూగుల కోటి, వేళ్ళ కోటి, ఊరిభిండి మధు, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, చిరంజీవి, భ్రహ్మయ్య నియోజకవర్గంలోని కాపు సోదరులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ

దర్శి, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ అమ్మవారికి భక్తులు విశేషా అలంకరణ చేశారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి భక్తులు వివిధ రకాల పూలతో శోభాయ మానంగా అలంకరింపజేశారు. దేవాలయం తోపాటు పరిసర ప్రాంతాలను పూలమాలలతో అలంకరింపజేశారు. దర్శి కి చెందిన అమ్మవారి భక్తుడు శ్రీ లక్ష్మీ అమ్మవారి భక్తుడు కట్టే కోట హరీష్ ప్రతి ఆదివారం వివిధ రకాల పాలతో అమ్మవారిని అలంకరింప చేస్తుంటాడు. దేవాలయ అభివృద్ధికి తనకు చేతనైనా సాయం చేస్తూ పలువురి అభినందనలు పొందుతున్నాడు.అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చుడానికి 75 వేల రూపాయల వ్యయంతో దేవాలయ ప్రాంగణంలో వాటర్ ట్యాంక్‌ను హరీష్ ఏర్పాటు చేశారు.

# ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని 18వవార్డు, కట్టక్రిందపాలెంలోని సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ నందు "గ్రాండ్ క్రిస్మస్" వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఆంధ్రప్రదేశ్ లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 20 సంవత్సరాలుగా కట్ట కింద పాలెం వాసులతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ఐదు సంవత్సరాలలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పూర్తిగా పొంగి పడిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 90 కోట్ల మేర రహదారులు నిర్మించామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా మరో 22 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లే తెలిపారు. నాయకుల స్థిరంగా ఉంటే సుస్థిరాభివృద్ధి సాధ్యపడుతుందని లీడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యాల రావు అన్నారు. అమరావతి పోలవరం వంటి అభివృద్ధి పనులు కొనసాగాలంటే ప్రజలు చంద్రబాబు కోసం ప్రార్థనలు చేయాలన్నారు. అనంతరం క్రిస్మస్ కేకు కోశారు. పేద మహిళలకు నూతన వస్త్రాలను అందించారు.విశ్రాంత ఉపాధ్యాయులు యం.జె.స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ వరగాని పద్మావతి, వ్యవసాయ మిషన్ డైరెక్టర్ నాగినేని రామకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పరిమి దయామణి, తెదేపా పట్టణ పార్టీ అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆటోనగర్ వాస్తవ లబ్ధిదారులకు న్యాయం చేస్తా: ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం ఈపురుపాలెం ఆటోనగర్ వాస్తవ లబ్ధిదారులకు న్యాయం చేస్తానని స్థానిక శాసనసభ్యులు ఎం.ఎం. కొండయ్య యాదవ్ హామీ ఇచ్చారు. 1995 నుంచి ఏపీఐఐసీకి డీడీలు చెల్లించి, స్థలాన్ని కాపాడుకుంటూ వచ్చిన చీరాల ఆటోమొబైల్ కార్మికులకు స్థలాలు కేటా యించకుండా, బయట వ్యక్తులకు ఇవ్వడం అన్యా యమని ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.కొందరు ఒక్కొక్కరికి మూడు–నాలుగు ప్లాట్లు కట్టబెట్టి అక్రమంగా అగ్రిమెంట్లు చేస్తున్నారని యూనియన్ నేతలు ఆరోపిం చారు. ప్రభుత్వ ప్రకటించిన రేట్లు చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, వాస్తవ లబ్ధిదారులైన చీరాల ఆటోమొబైల్ కార్మికులకే ఈ స్థలాలు కేటాయించాలని కోరారు. ఇప్పటివరకు జరిగిన అక్రమ అగ్రిమెంట్లను రద్దు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య యాదవ్ మాట్లాడుతూ, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను త్వరగా



పరిష్కరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. స్థానికులకు చెందాల్సిన స్థలాలను ఇతరులకు ఇవ్వడం సరికాదని స్పష్టం చేస్తూ, అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. మొదటి నుంచీ డీడీలు చెల్లించిన వాస్తవ లబ్ధిదారులకు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీఐటీయూ నాయకులు పి. కొండయ్య, సంఘ నాయకులు శంకర్రావు, దావూద్ భాషా, సలీం, ఇంతియాజ్, సమద్, బుడే సాహెబ్ హుస్సేన్, సాంబయ్య తదితరులు ఉన్నారు.

## జాతీయ కరాటేలో వేటపాలెం విద్యార్థుల ప్రతిభ

వేటపాలెం, మేజర్‌న్యూస్ : పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో న్యూ షావోలిన్ కుంపుటు అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన నేషన ల్ కరాటే ఛాంపియన్‌షిప్–2025 పోటీల్లో వేట పాలెం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు. దేశ వ్యాప్తంగా వందలాది మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో వేటపాలెం విద్యార్థులు తమ సత్తా చాటారు. కటాస్ విభాగంలో హారిక, హాసిన, మృ నాలిని, శాతసాహస్ర, పార్శితలు బంగారు పథకా లు సాధించారు.బాలురుల విభాగంలో అస్లాం బంగారు పథకం, చరణ్ వెండి పథకం, వేదసూర్యాచరణ్ వెండి పథకం గెలుచుకున్నారు.ఈ విజయాలకు విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు మానసిక వికాసం, శారీరక



దృఢత్వం, ధైర్యం కారణమని కరాటే మాస్టర్ వి. బ్రహ్మానాయుడు తెలిపారు. విద్యార్థులను నిరంతరం ప్రోత్సహించిన తల్లిదండ్రులు, వేటపాలెం లిటిల్ స్కాలర్ స్కూల్ యాజమాన్యం, డైరెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, మల్లికా సహకారం మరువలేనిదని పేర్కొన్నారు.



## నేడు కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ నిర్వహణ

**సూర్యప్రతినిధి, బాపట్ల**

బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నేడు జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్, ఐఏఎస్ తెలిపారు.ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు పీజీఆర్ఎస్‌కు అందిన అర్జీలపై అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.జిల్లా కలెక్టరేట్‌తో పాటు ప్రతి రెవెన్యూ డివిజన్‌లోను, మండల తహశీల్దార్ల కార్యాలయాల్లో తహశీల్దార్లు, ఎంపీడీవోలు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తారని తెలిపారు. ఇప్పటికే సమర్పించిన అర్జీలకు పరిష్కారం కాని వారు లేదా తమ ఫిర్యాదుల స్థితిగతులు తెలుసుకోవాలనుకునే వారు 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చని, అలాగే Meeko sam.ap.gov.in వెబ్‌సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రజలు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందా లని, పీజీఆర్ఎస్‌కు అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ చేసిన కోన

బాపట్ల, మేజర్‌న్యూస్ :బాపట్ల పట్టణం ఎన్జీవో హోం ఆవరణంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు ఈ సభకు ముఖ్య అతిథిగా బాపట్ల జిల్లా సాధకుడు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు, సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లారామయ్య నిర్వహించిన దుప్పట్ల పంపిణీలో బాపట్ల జిల్లా స్థాయిలో ఉన్న దివ్యాంగులందరికీ ముఖ్య అతిథి వైయస్సార్సీపి మాజీ





ఎమ్మెల్యే కోన రఘుపతి చేతుల మీదుగా దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ నాడు మాజీ సీఎం జగనన్న ప్రభుత్వంలో పర్సంటేజ్ లకు సంబంధం లేకుండా అర్హతలు ఉన్న ప్రతి దివ్యాంగునికి వాలంటీర్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం అర్హత ఉన్న దివ్యాంగులందరి పింఛన్లు కూడా తీసివేయడం జరుగుతుందని ఈ అక్రమ పద్ధతిని నిరసిస్తూ పార్టీపరంగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం మాజీ రాష్ట్ర అధ్యక్షులు బందెల కిరణ్ రాజ్, మాజీ వైసిపి నాయకులు మనోహర్ డేవిడ్, సీనియర్ వైసీపీ నాయకులు ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, దివ్యాంగుల నాయకులు గుంజి ఏడుకొండలు మరియు బాపట్ల జిల్లా అన్ని నియోజకవర్గ విభాగాల వైసిపి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకే క్రీడలు

## బీసీ హాస్టల్‌లో ఘనంగా హ్యాపీ సండే : ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసి ఎందుకు క్రీడల దోహదపడతాయని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. పట్టణంలోని ఎల్‌పి రోడ్ గర్ల్స్ బీసీ హాస్టల్లో ఆదివారం జరిగిన హ్యాపీ సండే కార్యక్రమంలో దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థునులకు దశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డా.లక్ష్మీ మాట్లాడుతూ ఆదివారం ఉల్లాసంగా ఆటలాడు కోవాలి ఆనందంగా అందరితో కలిసి జాలీగా ఉండాలి. మిగిలిన ఆరు రోజులు చదువుపై దృష్టి పెట్టాలి. చదువు ద్వారానే మన జీవిత రూపురేఖలు మారతాయి మన కుటుంబం బాగుంటుంది చుట్టూ సమాజంలో గౌరవం ఉంటుంది అందుకే విద్యార్థి పాఠశాల దశలో చదువుపై దృష్టి సారించి వారిలో ఉన్న ఆటలు పాటలు వంటి నైపుణ్యాలను సమాజానికి అందించాలి అలా విద్యార్థుల్లో ఉన్న టాలెంటును బయటికి తీసేందుకే పాఠశాలల సరికొత్త విద్యా విధానాలను ప్రవేశ పెడుతూ సాంకేతికతను ప్రతి పాఠశాలలో అందించే దిశగా కంప్యూటర్ విద్యను ప్రవేశ పెడుతూ పాఠశాలలంటే శుభ్రతకు పరిశుభ్రతకు నిలయాలుగా ఒక మంచి వాతావరణాన్ని అందించే ఓ మంచి కార్యక్రమమే ఈహ్యాపీ సండే కార్యక్రమంఅని డాక్టర్ లక్ష్మీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మండల తహసీల్దార్ శ్రవణ్ కుమార్, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి -సుబ్బారావు, హాస్టల్ ప్రిన్సిపాల్, వార్డ్ స్థానిక నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ఏలూరి ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన




కారంచేడు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో కారంచేడు మండలం కేంద్రంలోని యార్లగడ్డ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్, నోవా అగ్రిటెక్ సంయుక్త ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. కారంచేడు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మహిళలకు పురుషులకు వేరువేరుగా ప్రత్యేక కౌంటర్ల ద్వారా రక్త పరీక్షలు బీపీ పరీక్షలు షుగర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం కంటి పరీక్షలు నిర్వహించారు. క్యాంపుకు మొత్తం 425 మంది హాజరుకాగా 105 మందికి శస్త్ర చికిత్సలకు నిర్వహించాలని వైద్యులు సూచించారు. తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తిరుమలశెట్టి శ్రీహరి, నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ హుస్సేన్,ఏపీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కృష్ణారావులు మాట్లాడారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి గత 15 ఏళ్లుగా రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యే ఏలూరి వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోతిన ఉదయ్ భాస్కర్, సర్పంచ్ బాలిగా శివ పార్వతి శ్రీనివాస్, ఉప సర్పంచ్ యార్లగడ్డ రత్తయ్యచౌదరి, కొత్తగొర్ల శ్రీరాములు, కంభంపాటి నరేంద్ర, పోతిన నాగేశ్వరరావు, మైలా బ్రహ్మయ్య, దగ్గుబాటి చౌదరి, రాయనీడి హనుమంతరావు, రామకృష్ణ, శాంతయ్య, యార్లగడ్డ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా 'జాతీయ లోక్ అదాలత్'లో 19500 కేసులు పరిష్కారం

### జిల్లా ఇన్‌చార్జ్ ప్రధాన న్యాయమూర్తి రాజ్యలక్ష్మీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లావ్యాప్తంగా నిర్వహించిన 'జాతీయ లోక్ అదాలత్' నందు దాదాపుగా 19500 కేసులు పరిష్కారం జరిగినట్టు జిల్లా ఇన్‌చార్జ్ ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 29 బెంచీల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు కలిసి 19240 క్రిమినల్ కేసులు 10 ఫ్రీ లిటిగేషన్ కేసులు, 240 సివిల్ కేసులు కేసులు పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు రాజా వెంకటాద్రి, పూర్ణిమ, లలిత సీనియర్ సివిల్ న్యాయమూర్తులు హేమలత, జిల్లా న్యాయశాఖ అధికార సంస్థ కార్యదర్శి షేక్. ఇబ్రహీమ్ షరీప్, జూనియర్స్ న్యాయమూర్తులు వై. షాలిని రెడ్డి, షైక్.రోషన్, వి.నవ్యశ్రీ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి తెలుగు ప్రతిభా పరీక్షలో సత్తా చాటిన విద్యార్థి రోషిత్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులలో దాగి ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించడం మన సంస్కృతి సంస్థ ముఖ్య ఉద్దేశమన్నారు. మన సంస్కృతి సంస్థ నిర్వహించిన తెలుగు ప్రతిభా పరీక్షలో ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలంలోని గిద్దలూరు మున్సిపాలిటీలోని స్థానిక విశ్వభరతి పాఠశాల విద్యార్థి రఘుపతి యువ రోషిత్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం పొందాడు. ఈ బహుమతిని తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలో వైస్ ఛాన్సలర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి అందించడం జరిగింది. ప్రతిభాపరీక్షలో అత్యుత్తమ ప్రతిభను కనబరచిన యువరోషిత్‌ను పాఠశాల కరస్పాండెంట్ జి.రంగస్వామి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.ఆదిలక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.



# మంగాపురంలో టిడిపి నాయకులు సంబరాలు



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ఆమోదం తెలటం పట్ల మంగాపురం లో టిడిపి నాయకులు ఆదివారం వారం రాత్రి బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఎన్నికల్లో మార్కాపురం జిల్లా ఏర్పాటు హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కృషిని కొనియాడారు. టిడిపి మండల కన్వీనర్ మూర బోయిన బాబురావు మాట్లాడుతూ వెనుక కబడిన ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేయటం ఈ ప్రాంతవాసులకు వరమని, నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. జిల్లా ఏర్పాటు ఆమోదించటం పట్ల కృతజ్ఞతగా సీఎం, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలను కొనియాడుతూ జేజేలు పలికారు. గ్రామంలోని నాయకులు కార్యకర్తలు, మహిళలుసీఎం, ఎమ్మెల్యే కందుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తూ హర్షధ్వానాలతో సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, మాజీ మండల టిడిపి కన్వీనర్ తాతి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, రేగడిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు కనకం నరసింహారావు, తెలుగు యువత నియోజకవర్గ నాయకులు ముచ్చా కాటం రాజు, బిసి సెల్ మండల అధ్యక్షులు అంకాల రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.



## పంగులూరులో 44వ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు

పంగులూరు, మేజర్ న్యూస్: గతంలో ఎన్నో జాతీయ రాష్ట్రీయ ఖో ఖో పోటీలకు వేదికగా నిలిచిన పంగులూరులో మరో ప్రతిష్టాత్మక ఖోఖో పోటీలకు వేదికగా నిలవనుంది. మండల కేంద్రం పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి అండ్ బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో 44వ జూనియర్ బాల బాలికల (యు -18) విభాగంలో రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, ఖో ఖో ఫెరడేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు మేకల సీతారామిరెడ్డి అన్నారు. ఈనెల 19 నుండి 21 వరకు పగలు రాత్రి ఫ్లడ్‌లైట్స్ వెలుతురులో పోటీలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు బెంగళూరులో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని కేకే ఎఫ్ ఐ ఉపాధ్యక్షులు మేకల సీతారామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకే ఎఫ్ ఐ ఉపాధ్యక్షులు మేకల సీతారామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కే హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు వసంత రఘు బాబు, టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్, నాయకులు బాచిన చౌదరి బాబు, రాయిని వెంకట సుబ్బారావు, రావూరి రంగారావు, రాయిని విశ్వేశ్వరరావు, బాచిన నాగార్జున, ఐ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి స్వామిని కలిసిన సుచిత్రా వీరయ్యచౌదరి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : తూర్పు నాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని మర్యాదపూర్వకంగా నూతనంగా నియమితులైన ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఇరువు పలు విషయాలు మాట్లాడుకున్నారు. ఆమె వెంట టిడిపి నేతలు ఉన్నారు.





## సుబ్బమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యేలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట కు చెందిన టిడిపి నేత కరిచేటి శ్రీనివాసరావు, తల్లి వెంకట సుబ్బమ్మకు ఆదివారం జరిగిన సంస్మరణ సభలో ఒంగోలు, సంతనూతలపాడు, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, బి.ఎన్.విజయ్ కుమార్, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు తదితరులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరి చేటీ వెంకటసుబ్బమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యేలు విజయ్ కుమార్, జనార్ధన్ రావులు ఘన నివాళులు అర్పించారు. వెంకటసుబ్బమ్మ కుమారు లైన కరిచేటి సుబ్బారావు, శ్రీనివాస రావులకు ఎమ్మెల్యేలు జనార్ధన్, విజయ్ కుమార్‌లు తమ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మున్సిపల్ మాజీ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, ఒంగోలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్. రాంబాబు, ఒంగోలు పట్టణ టిడిపి అధ్యక్షులు బందారు మదనమోహన్, ప్రముఖ వైద్యులు కమలహాసన్, సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి పరిశీలకులు గొల్లపూడి సుబ్బారావు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఆదకా స్వాములు, శ్రీ ప్రతిభ విద్యా సంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా టిడిపి నాయకులు ఎస్ రుద్రయ్య చౌదరి, బొమ్మినేని రామాంజనేయులు, పొనుగుపాటి అమర్నాథ్, సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు, సిపిఐ జిల్లా నాయకులు యు. ప్రకాష్ రావు, సిపిఎం. నాయకులు అన్ను సుబ్బారావు, కార్పొరేటర్ తేళ్ళ చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ మాదాల అనిత రమేష్, ఎన్ఎస్‌పి, డి సి. సంఘం. అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, మాజీ సర్పంచులు రావూరి లింగారెడ్డి, శీలం రామారావులు, మాజీ వైస్ ఎంపీపీ వాసేపల్లి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు ఈదర విష్ణు, ఇతరులు పాల్గొన్నారు.

## 12వ పిఆర్‌సి కమిషన్ వెంటనే నియమించాలి

### బిటిఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: బహుజన టీచర్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా కౌన్సిల్ సమావేశం నగరంలోని సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు మాట్లాడుతూ 12వ పిఆర్సీ కమిషన్ వెంటనే నియమించాలని, 30 శాతం ఐఆర్ ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రకటించవలసిన పి.ఆర్.సిని జాప్యం చేయడం వల్ల ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మెడ బలిమి ముసలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిఏ బకాయిలు, నాలుగు సంవత్సరాల క్రితం పెట్టిన సరెండర్ లీవులు ఇంతవరకు మంజూరు కాలేదని ఇప్పటికైనా మంజూరు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏల్చూరు మాధవరావు, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కల్లగుంట మోహన్‌రావు, రాష్ట్ర నాయకులు డిమాల్యాద్రి ఎల్ ఆంటోనీ, కట్టా రమేష్, మందిరాల శరత్ చంద్ర బాబు, పొరాబత్తెన జాలరామయ్య,చల్లా నరసింహారావు,సిహెచ్ చిన్న వెంగయ్య వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## దారా అంజయ్యకు అంబేద్కర్ విశిష్ట సేవా రత్న అవార్డు

ఒంగోలు, మేజర్‌న్యూస్: మాల మహానాడు (పీవీ రావు) ప్రకాశం జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్యను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశిష్ట సేవా రత్న అవార్డు వరించింది. గుంటూరు రూరల్ మండలం గొర్లవారిపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి మాలల ఆత్మీయకలయికలో అంజయ్యకు నిర్వాహకులు ఈ అవార్డును ప్రధానం చేశారు. తాళ్లూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన దారా అంజయ్య రెండు దశాబ్దాలుగా సామాజిక కార్యకర్తగా పనిచేస్తున్నారు. దారా అంజయ్య సేవలను మెచ్చి, మాల మహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకట్రావు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్‌లు దారా అంజయ్యకు అంబేద్కర్ విశిష్ట సేవా రత్న అవార్డును బహూకరించారు. మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత, మాజీ ఎంపీ హర్ష కుమార్, ఎస్సీ కమీషన్ మాజీ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ జె విద్యాసాగర్ లు దారా అంజయ్యను అభినందించారు.





# 'కార్నివాల్'ను ఆదర్శంగా తీసుకోవాలి

- పేద ప్రజలు, విద్యార్థులకు ఆర్థిక చేయూతను ఇవ్వాలనుకోవడం అభినందనీయం
- ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్
- నెక్స్ట్ జెన్ ఇంటర్నేషన్ స్కూలులో ఆకట్టుకున్న 'కార్నివాల్' స్టాల్స్

ఒంగోలు, మేజర్‌న్యూస్: కార్నివాల్ కార్యక్రమాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. నగర పరిధిలోని కొప్పోలు సమీపంలోని నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన 'కార్నివాల్' కార్యక్రమం ఆదివారం ఉత్సాహభరితంగా జరిగింది. ఇందులో కేవలం నెక్సజెన్ విద్యార్థులే కాక ఇతర స్కూళ్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కూడా పెద్దసంఖ్యలో పాల్గొంటారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పాల్గొని మాట్లాడారు. నెక్స్ట్‌జెన్ స్కూల్లో కార్నివాల్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ స్కూల్లో నాలుగో సారి ఈ కార్యక్రమం జరపడంపై హర్షం ఆయన వ్యక్తం చేశారు. నేను కూడా ఒక సారి కార్నివాల్ కార్యక్రమం ఎలా ఉటుంటుందో చూశాను. కొన్ని వేల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇందులో పాల్గొంటారు. ఇందులో వచ్చే ఆదాయాన్ని అనాథఆశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు, బీద విద్యార్థులు చదువు సంధ్యలకు ఉపయోగిస్తారని నిర్వాహకులు సంకల్పించుకోవడం చాలా ఆనందకరం. ఇలాంటి కార్యక్రమాలు వల్ల పిల్లలలో సామాజికబాధ్యత పెరుగుతుంది. అందరూ దీనిని ఆదర్శంగా తీసుకుంటారని ఆశిస్తున్నాను. కేవలం స్కూళ్లల్లో చదువుకోవడమే కాకుండా ఇలాంటి పనులు చేయడం వల్ల వారికి మంచి బాధ్యత తెలుస్తుంది. ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్న నెక్స్ట్ జెన్ స్కూల్ డైరెక్టర్స్ అయినా డా. మురళీధర్ రెడ్డి, కె. శ్రీకాంత్ బాబు, అరవింద, శ్రీవిద్యలను అలాగే ప్రిన్సిపాల్ డా. ఆర్.ఎల్.వి. రమేష్‌ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ను స్కూల్ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. దామచర్ల వెంట నగర అధ్యక్ష మదన్, నాయకులు ఉన్నారు.

# ఆదర్శ మండలంగా చీమకుర్తిని తీర్చిదిద్దుతా

**రూ.12.50 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం - మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బిఎన్**






చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని, పార్టీలకతీతంగా అభివృద్ధి జరగాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బి.ఎన్ మాట్లాడుతూ రూ.12.50 కోట్లతో అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారని, అభివృద్ధిలో మండలం ముందుండాలన్నారు. జిల్లా పరిషత్ నిధులను చీమకుర్తి, సంతనూతలపాడు నియోజక వర్గాలకు ప్రత్యేకంగా కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని జడ్పీ చైర్మ పర్సన్‌ను ఎమ్మెల్యే కోరారు. జిల్లా పరిషత్ నిధులు, మండల పరిషత్ నిధులతో రహదారులు, తాగునీటి సమస్యలు పరి శీలించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి డిఎంఎఫ్, నిధులను మంజూరు చేయించి, ప్రభుత్వ పాఠశాలలోని మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ చీమకుర్తి మండలానికి రావలసిన నిధులను పూర్తిస్థాయిలో తీసుకొచ్చి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. పంచాయతీరాజ్ డి.ఇ.ఇ కృష్ణ మోహన్ మాట్లాడుతూ మండలంలోని చినరావిపాడు, బూదవాడ, పులికొండ, మంచికల పాడు గ్రామాల్లో హెల్త్ సెంటర్ల భవన నిర్మాణాలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36 లక్షలు మంజూరయ్యాయని, టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడివో కె.రాఘవేంద్ర, తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, ఏ.ఎం.సి చైర్‌పర్సన్ మన్నం రాజేశ్వరి, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, వైస్ ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అధికారులమంటూ బెదిరింపులు

- చీమకుర్తి ప్రాంతంలో నంబరు ప్లేట్ లేని వాహనాలు హల్‌చల్
- గ్రానైట్ లారీలను ఆపుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలి
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాసరావు




ఒంగోలు, మేజర్‌న్యూస్: చీమకుర్తి పరిసర ప్రాంతంలో ఎటువంటి నంబర్లు లేని బొలెరో వాహనాల్లో వచ్చి కొందరు వ్యక్తులు గ్రానైట్, కంకర లారీలను చెకింగ్ పేరుతో ఆపి బెదిరిస్తున్నారని, వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస రావు చీమకుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారిని ఎవ్వరైనా ప్రశ్నిస్తే మేము సెంట్రల్ విజిలెన్స్ అధికారులని బెదిరింపులకు దిగుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఒంగోలు టు కర్నూలు రోడ్డులో వేగంగా వెళుతున్న లారీలకు హఠాత్తుగా అడ్డువచ్చి ఆపుతున్నారు. గత వారం రోజుల క్రితం ఇలాంటి వ్యక్తులు చిలకలూరిపేట వద్ద ఇలాగే అడ్డుపడి ఆపినందు వలన ఆరుగురు విద్యార్థులు చనిపోయారని తెలిపారు. చీమకుర్తి రహదారి ఒంగోలు టు కర్నూల్‌లో నిత్యం రద్దీగా ఉండే రహదారి అయినందున ప్రమాదాలు జరుగుతున్నాయి. సెంట్రల్ విజిలెన్స్ అధికారులమని, నెల్లూరు మైనింగ్ విజిలెన్స్ అధికారులమని చెబుతూ



బెదిరింపులకు పాల్పడుతున్న వారిని గుర్తించి విచారణ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గుండా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

# అటల్ ఆశయం - మోదీతో సుసాధ్యం



బాపట్ల, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. ఆదివారం స్థానిక పటేల్ నగర్ లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ప్రాముఖ్యత కల్పించిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ బాయ్ విగ్రహాన్ని బాపట్లలో ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. అటల్ -మోదీ సుపరిపాలన యాత్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 16న తేదీన బాపట్ల కు యాత్ర బస్సు యాత్ర చేరుకుంటుంది. అనంతరం అటల్ బిహారీ వాజ్ బాయ్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా 16వ తేదీ న ఇంజినీరింగ్ కళాశాల వద్ద వై జంక్షన్ వద్ద విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం జరగనుంది. నియోజక వర్గంలోని కూటమి నాయకులు అందరూ పాల్గొని విజయవం తం చేయాలని మాజీ ఎమ్మెల్సీ భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభా కర్ కోరారు. ఈ విగ్రహా ఆవిష్కరణకు బీజేపీ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ , గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్,ఎమ్మెల్సీ పోతుల సునీత, జిల్లాలోని ఎమ్మెల్యేలు పాల్గొంటు న్నారని,ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలన్నారు. ఈనెల 25వ తేదీన రాష్ట్ర రాజధాని అమరావతి కేంద్రంగా అటల్ బీహార్ వాజ్ బాయ్ విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆవిష్కరిస్తున్నారని చెప్పారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బంగారు బాబు,మాజీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నారా యణ,జాతీయ ఐటీ సెల్ కన్వీనర్ ఇస్స సునీల్, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జనసేన బాపట్ల సమన్వయకర్త నామన వెంకట శివ నారా యణ,కొండారెడ్డి అనిల్ బాబు,మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ పోటీలను ప్రారంభించిన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్

వేటపాలెం మేజర్‌న్యూస్: ఇంకొల్లు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరుగుతున్న చీరాల డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలకు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ధర్మవరపు. గంగాధరరావు హాజరయ్యి క్రీడాకారులను పరిచ ఓయం చేసుకొని, క్వార్టర్ ఫైనల్ క్రికెట్ పోటీలను ప్రార ంభి ంచినట్లు డివిజన్ క్రీడా కోఆర్డినేటర్ కర్ర. నాగేశ్వరరావు తెలియజేశారు. సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్ లు మంగళవారం ఇంకొల్లు జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ కె. ప్రతిమ, స్థానిక ప్రధానోపాధ్యాయులు జి. బాలకృష్ణ, మండల క్రీడా కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.



## సమాజానికి దీవెనకరంగా నిలవాలి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్ : క్యారల్స్ చిన్నారులు ఆధ్యాత్మిక పాఠాలు అలవర్చుకొని మంచి నడవడికతో సమాజానికి దీవెనకరంగా నిలవాలని క్యారల్స్ నిర్వాహకుడు మేకల మేషక్‌బాబు అన్నారు. ఆదివారం స్టేట్ ఎక్సైజ్ శాఖ సీఐ మేడికొండ రమేష్‌బాబు ఇంటి వద్ద ఆయన తండ్రి సంసోను జ్ఞాపకార్థం క్యారల్స్ చిన్నారులకు ఆతిథ్యం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్యారల్స్‌లో బెస్ట్ బహుమతి మేడికొండ జస్వంత్‌కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో రమేష్‌బాబు తల్లి ఆదెమ్మ, కుటుంబ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పరమానందకుమార్‌కు అంబేద్కర్ సేవా పురస్కారం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: దళిత జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తూ కొన్ని దశాబ్దాలుగా దళిత క్షేమం కోసం పాటుపడుతున్న కర్లపాలెం మండలం అంబేద్కర్ సేవా సమాజం గౌరవ అధ్యక్షుడు మందపాటి పరమానంద కుమార్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశిష్ట సేవ పురస్కారాన్ని ఆదివారం అందజేశారు. గుంటూరులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో దళిత రాష్ట్ర నాయకుడు మల్లెల వెంకటరావు గోళ్ళ అరుణకుమార్ చేతుల మీదగా పరమానంద కుమార్ కు ఈ విశిష్ట పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భ ంగా రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకటరావు మాట్లాడు తూ డెల్టా ప్రాంతంలో దళితుల అభ్యున్నతి కోసం విశేషంగా కష్టపడుతూ వారి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న పరమానంద కుమార్ ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశిష్ట సేవా పుర స్కారంకు ఎంపిక చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన దళిత నాయకులు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పురస్కారం అందుకున్న పరమానంద కుమార్ ను కర్లపాలెం మండలంకు చెందిన పలువురు నాయకులు అభినందించారు.

# రామాపురం సముద్రతీరంలో శక్తి టీమ్ అవగాహన



చీరాల రూరల్ మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ పర్యవేక్షణలో చీరాల శక్తి టీమ్ రామాపురం సముద్రతీరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఏఎస్సై టి. శివకుమారి సముద్రంలో మద్యం సేవించి లోతుకు వెళ్లి మునగడం వల్ల ఇటీవల పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను గుర్తు చేస్తూ, ప్రజలు అత్యంత జాగ్రత్తగా మునగాలని సూచించారు. అలాగే పోలీస్ శక్తి యాప్ గురించి ప్రజలకు వివరించారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు ఆపద సమయంలో శక్తి యాప్‌ను ఎలా వినియోగించి తక్షణ పోలీస్ రక్షణ పొందవచ్చో తెలియజేశారు. ఈ సందర్భంగా సుమారు 90 మంది మహిళల మొబైల్ ఫోన్లలో శక్తి యాప్‌ను స్వయంగా ఇన్‌స్టాల్ చేయించి, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే విధానాన్ని ప్రదర్శించారు. ఆడవారి భద్రత కోసం ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# 300 మందికి ఉచిత వైద్య పరీక్షలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల లోని పెసర్లంక గ్రామంలో ఎన్నారై వైద్య శాల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్య శాలకు చెందిన పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిం చారు . 300 మందికి రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందు లను అందించారు. ఈ కార్యక్రమా నికి గ్రామములోని పెద్దలు పదవురు సహ కారం అందించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యశాల యాజమాన్యానికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.



## శబరిమల యాత్రకు బయలుదేరిన స్వాములు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఆదివారం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణం నుండి మండలదీక్షలు ముగించుకుని అయ్యప్పస్వామి దర్శనానికి శబరిమలయాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా స్థానిక కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలోమాలధారణ స్వాములచే గణపతి వివిధ రకాల హెూమపూజలు నిర్వహించి అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి శరణు గోషల మధ్య ఇరుముడులు కట్టించుకుని వైభవంగా దేవస్థానం నందు ప్రదక్షిణలు చేసి అనంతరం శబరిమల బయలుదేరి వెళ్ళారు. అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం సందర్భంగా దేవస్థానం ఆవరణ భక్తులు కుటుంబసభ్యులు అభిమానులతో సందడి నెలకొన్నది.



## అనన్య ఓణీల వేడుకలో ఎమ్మెల్యే మాలకొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం దేశాయిపేట గ్రామంలో చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వెంగళ భరత్ - శ్రీమతి బ్రహ్మణి దంపతుల కుమార్తె చి. అనన్య ఓణీల వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, ఆయన సతీమణి మద్దులూరి బాలకొండమ్మ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అలాగే చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## జీవనోపాధికి టిఫిన్ బండి ఏర్పాటు

ఒంగోలు, మేజర్‌న్యూస్: సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష ఆధ్వర్యంలో ఒంగోలు 60 అడుగుల రోడ్డు సత్యనారాయణపురంలో నివాసముంటున్న షహనాజ్ జీవనోపాధికి 98 ఫ్రెండ్స్ ఫౌండేషన్ సహకారం తో టిఫిన్ బండి ని ఈరోజు సూర్య శ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ ప్రారంభించారు. ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష మాట్లాడుతూ షహనాజ్ ఆర్థికంగా ఇబ్బంది పడుతుంది జీవనోపాధికి టిఫిన్ కు తోపుడుబండి ఏర్పాటు చేయమని మా ట్రస్ట్ ను ఆశ్రయించింది వెంటనే ఆమెజీవనోపాధికి దాతల సహకారంతో తో ఈరోజు టిఫిన్ బండి ఏర్పాటు చేశామని దీని ద్వారా ఆమె కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనోపాధి పొందాలని కోరారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరముల నుంచి సూర్య శ్రీ ట్రస్ట్ ఎంతో మంది పేదలకు జీవనోపాధికి పేద విద్యార్థులకు ఫీజులకు ఆర్థికంగా అండగా ఉందని తెలిపారు.

## పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసిన బాలకృష్ణ



వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బాలకృష్ణ ఆదివారం విజయవాడలో పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సహకారంతో నియో జకవర్గంలో పంచాయతీరాజ్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని బాలకృష్ణ తెలిపారు.

# వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలి: ఎస్సై బత్తుల బాబురావు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనాదారులు ప్రతి ఒక్కరూ తమ వాహనం డ్రైవింగ్ చేసే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని అడవులదీవి ఎస్సై బత్తుల బాబు రావు సూచించారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ఆదివారం అడవులదీవి స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల చర్యలో భాగంగా నో-యాక్సిడె ంట్ అనే ఎవర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల ఎవరు మరణించకూడదని వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించి హెల్మెట్ ధరించాలని చెప్పారు. అలాగే వాహనాలకు సంబంధిత పత్రాలను వాహనంలో ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అడవులు దీవి పరిధిలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.







# ఉగ్ర @ చాయ్ 3.0

- ఉదయాన్నే ప్రజల మధ్యకు ఎమ్మెల్యే ఉగ్ర
- సమస్యలపై నేరుగా సంభాషణ
- కనిగిరి ప్రతి గల్లీలో వినిపిస్తున్న ప్రజావాణి
- సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారాలు
- కొత్త దిశలో కనిగిరి రాజకీయ వాతావరణం

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఉగ్ర @ చాయ్ 3.0 ద్వారా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రజాపాలనకు కొత్త అర్థాన్ని చెప్పుకొస్తున్నారు. నియోజకవర్గంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో తొలి దశగా కనిగిరిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన ఉదయం లేవగానే ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు, అవసరాలు, అభివృద్ధి అంశాలపై ప్రత్యక్షంగా చర్చిస్తున్నారు. కనిగిరి పట్టణంలో నిర్వహించిన సుడిగాలి పర్యటనలో ప్రతి ప్రాంతాన్ని సందర్శిస్తూ స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా వింటూ అధికారులను వెంటనే స్పందించేలా ఆదేశాలు ఇస్తున్నారు. చాయ్ 3.0 కార్యక్రమం వేదికగా ప్రజలతో కూర్చొని చాయ్ తాగుతూ మాట్లాడిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాలన ప్రజలకు ఎంత దగ్గరగా ఉండాలో చూపిస్తున్నారు. గత 20 ఏళ్లుగా పరిష్కారం లేక పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను అక్కడికక్కడే పరిశీలించి తక్షణ చర్యలకు దారి చూపించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేవలం హామీలకే పరిమితం కాకుండా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే దిశగా స్పష్టమైన అడుగులు వేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజల మాటే పాలనకు మార్గదర్శకం అన్న నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి చాయ్ 3.0 ద్వారా కనిగిరి నియోజకవర్గ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. ప్రజల మధ్య నుంచే పాలన సాగాలన్న దృఢ సంకల్పంతో ఆయన చేపడుతున్న ఈ కార్యక్రమం రాబోయే రోజుల్లో అభివృద్ధికి దిశానిర్దేశం చేయనుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.






# తరాలు మారినా తరగని చరిత్ర

## శ్రీకృష్ణదేవరాయులు, రంగా విగ్రహావిష్కరణలో మాజీ ఎమ్మెల్యే రాధా, ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: కాపులు అంటే కులం కాదని మంచి గుణం కలిగిన వారిని అదే ఒరవడితో ప్రజా సేవలో ముందుండాలని దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. నర్సీపట్నంలో దర్శి పట్టణంలోని సిఐ కార్యాలయం వద్ద శ్రీకృష్ణదేవరాయలు, వంగవీటి మోహన్‌రంగా, కనకం వెంకయ్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే వంగవీటి రాధా తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూపేదల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహోన్నతమైన వ్యక్తి రంగా అని కొనియాడారు. రంగా అంటే ఓ కులం నాయకుడు కాదని, పేదల నాయకుడని, ప్రజల అభ్యున్నతికి పాల్పడే ప్రజా నాయకుడని ఆమె అభివర్ణించారు. ప్రజల కోసం, ప్రజల ఆశయాల కోసం నిరంతరం పాటు పడుతూ ఆటో డ్రైవర్ల అభ్యున్నతికి, పేద వర్గాల అభ్యున్నతికి, నిరంతరం పాటుపడే మహా నాయకుడు అని



అన్నారు. శ్రీ కృష్ణదేవరాయలు ఆనాడు ప్రజల కోసం ఎలా పనిచేశారో, మనకు తెలిసిన ఈ కాలంలో వెంకయ్య ఈ ప్రాంతానికి, ఈ ప్రాంత ప్రజలకు ఉన్న పనిచేశారని, ఈ ప్రాంత ప్రజలు వెంకయ్య తో ఉన్న అనుబంధం ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలన్నారు. అదే స్ఫూర్తితో గొట్టిపాటి వారసురాలుగా ప్రజల కోసం, ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం దర్శి దిశా దశ మార్చడమే మా లక్ష్యంగా పనిచేస్తున్నానని డాక్టర్ లక్ష్మీ తెలిపారు. రంగా తనయుడు రంగా మిత్రమండలి నాయకుడు విజయవాడ పశ్చిమ మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రజల కోసం పని చేస్తున్నారన్నారు. నిత్యం మనతోనే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ పరిష్కరిస్తూ ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. కాపు సామాజిక వర్గం తోటి వారికి సహాయపడుతూ సమాజ సేవలో ముందుండాలని రాధా కోరారు. పేద ప్రజలు కార్మికులు కర్షకులకు తమ కష్టసుఖాల్లో చేదోడు వాదోడుగా ఉంటూ కాపు లు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బా రావు కాపు నాయకులు పాల్గొని ప్రసంగించారు.









వెంగముక్కపాలెం చుండి శ్యామ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాస వేడుకల బ్రోచర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: టిటిడి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 30 రోజులు తిరుప్పావై ప్రవచన యజ్ఞం టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో సంతపేట సాయిబాబా మందిరంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించే ధనుర్మాస వేడుకల బ్రోచర్‌ను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు సతీమణి నాగసత్యలత, డిజిఆర్ ట్రస్ట్ డైరెక్టర్స్ తనూజాలక్ష్మి, అనీషాలక్ష్మి ఆవిష్కరించారు. సంతపేట సాయిబాబా మందిరం అధ్యక్షులు అలహరి చంచలరావు మాట్లాడుతూ 16వ తేదీ మధ్యాహ్నం నుంచి ధనుర్మాసం వచ్చిన సందర్భంగా 17వ తేదీ ఉదయం నుంచి తిరుప్పావై పాశురాలతో స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి మహిళా భక్త బృందంచే గోదాదేవి రచించిన తిరుప్పావై పాశురాల పారాయణ, 7 గంటల నుంచి టిటిడి అల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారు ఎన్నికచేసిన ఉపన్యాసకులు, స్వర్ణకంకణ గ్రహీత, బ్రహ్మశ్రీ పొన్నూరు వేంకట శ్రీనివాసులుచే తిరుప్పావై ప్రవచనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 14వ తేదీ భోగి రోజు వరకు 30 రోజులపాటు తిరుప్పావై పాశురాల ప్రవచనం, పారాయణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30వ తేదీ ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారికి ఉత్తరద్వార దర్శనం, జనవరి 8వ తేదీ 24వ పాశురం సందర్భంగా దీపోత్సవం, 11వ తేదీ 27వ పాశురం సందర్భంగా కూడారై ఉత్సవం, 14వ తేదీ భోగి పండుగ సందర్భ ఓంగా గోదా శ్రీరంగనాథుల కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంతపేట సాయి బాబా మందిరంలోని వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో తిరుప్పావై మహిళా భక్త బృందం అధ్యక్షురాలు దామచర్ల లక్ష్మీ ప్రసన్నకుమారి, సాయి దుర్గ, నందిని, శుభశ్రీ, అనంతలక్ష్మి, లక్ష్మీ కుమారి, ప్రసూన, రమణ, శేషకుమారి, జయలక్ష్మి, సుజనశ్రీ, షకీలా, రమాదేవి, గీతాంజలి, తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన పాపను తల్లిదండ్రులు చెంతకు చేర్చిన ఎస్ఐ మురళి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో గడియార స్తంభం వద్ద ఒక పాప కూర్చొని ఏడుస్తుంది ఇది గమనించిన పోలీసులు ఆ పాపను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ పాపను ఎస్ఐ మురళి తన వద్దకు తీసుకొని ఆ పాప తల్లిదండ్రుల వివరాలను ఆరా తీశారు. తన పేరు అక్షయని తల్లిదండ్రుల పేర్లు సాగర్, సంధ్య అని పాప తెలిపింది. తమది పువ్వాడ గ్రామం అని చిన్నారి చెప్పింది. దీనిపై ఎస్ఐ మురళి ఆ పాప గురించి వాకబ్ చేయించాడు.పోలీసులు కదనం మేరకు పాప సమీప బంధువు పాప ను తీసుకొని కొట్టు దగ్గరకు వెళ్లిన సమయంలో పాప తప్పిపోయి గడియర స్థంభం వద్దకు వచ్చి ఏడుస్తూ కూర్చుంది. ఇది గమనించిన పోలీసులు ఆ పాపను స్టేషన్ తీసుకెళ్లి గంట వ్యవధిలోని పాపను తల్లిదండ్రులు వద్దకు చేర్చారు. అప్పటికే తమ పాప కనపడలేదని తల్లిదండ్రులు ఆందోళనతో వెతుకుతున్నారు. తమ కుమార్తెను తమ వద్దకు చేర్చిన ఎస్సై మురళి, పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.




## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం యుటిఎఫ్ లక్ష్యం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) రాజీలేని పోరాటం చేస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్లాహై అన్నారు.ఆదివారం సిఎస్‌పురం వి.ఆర్. నగర్ ప్రాధమిక పాఠశాలలో యుటిఎఫ్ మండలశాఖ కౌన్సిల్ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా పలువురు యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేసి పరిష్కరించడంలో యుటిఎఫ్ ముందు ఉండి పోరాడుతున్నట్లు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం యుటిఎఫ్ లక్ష్యం అని అన్నారు. అదేవిధంగా ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని 12వవేతన సవరణ సంఘాన్ని నియమించి ఐఆర్ ప్రకటించాలని భోదనేతర పనులను తొలగించి యాప్‌ల నమోదు నుండి విముక్తి కలిగించాలని హైస్కూలుప్లస్ కళాశాలల ఖాళీలు వెంటనే భర్తీచేయాలని తెలిపారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులకు సిఎస్ పురం పట్టణానికి చెందిన దివంగత మన్నేపల్లి చిన్ని జ్ఞాపకార్ధం మన్నేపల్లి రమణమ్మ(మాజీసర్పంచ్)కుమారుడు మన్నేపల్లి నవీన్ బ్యాగులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, అభిమానులు పాల్గొన్నారు.

# పేదల నీటి కష్టాలు తీరుస్తున్న నిజాం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో గతంలో గన్ పంతులు అంటే తెలియని వారు లేరు. ఆయన చేసిన సేవలకు ఎందరో ఉన్నత శిఖరాలు అధిరోహించారు.ప్రతి ఒక్కరినీ తన కుటుంబ సభ్యులుగా అక్కున చేర్చుకున్నారు.ఆ పెద్దాయన. ఆయన తనయుడు అయిన బాపట్ల నియోజకవర్గ యువత అధ్యక్షుడు నిజామ్ ఆయన తండ్రి బాటలో పయనం సాగిస్తున్నారు అంటే బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చేసే సేవలు ఆదర్శంగా తన పనితనం చేస్తున్నారు నిజామ్. వేగేశన నరేంద్రవర్మ అందరి దాహార్తి తీర్చటానికి తన ఫౌండేషన్ ద్వారా అందరికి మంచినీటిని అందిస్తున్నారు. బయట ప్లాంట్ లో10 రూపాయలు అయ్యే నీటిని ఒక బబుల్ కేవలం5 రూపాయలకు అందిస్తూ ప్రజాదరణ పొంది శాసనసభ్యునిగా గెలుపు సాధించారు. నిజామ్ రాజకీయ గురువైన వేగేసిన నరేంద్ర వర్మ రాజు ను ఆదర్శంగా తీసుకొని చందోలు గ్రామంలో కాలనీలో నీరు లేక పోవడం తో ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారు. విషయం తెలుసుకున్న నిజామ్ నీటి కష్టాల్లో ఉన్న ప్రజలు ఉచితంగా దాహార్తి తీరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. అంతే కాకుండా ఇక్కడి సమస్య తీర్చటాని తన వంతు బాధ్యత తీసుకుం టున్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సమస్య రాకు ండా ప్రణాళిక సిద్ధం చేయించి ఆచరణ కు కద ంతొక్కి ముందుకు వెళుతున్నారు. ఈ కార్యక్ర మంలోబాపట్ల పార్లమెంట్ మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ జునేద్,జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్‌అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# 50 వసంతాల ఆత్మీయ కలయిక



కొల్లూరు, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ హై స్కూల్‌లో తాము అభ్యసించిన విద్య ఉన్నత శిఖరాలకు చేర్చిందని ఆనాటి ఉపాధ్యాయులు తమ విద్యాభివృద్ధికి ప్రతి విద్యుత్వ వికాసానికి తీసుకున్న శ్రద్ధ ఈనాటి తమ ఆత్మీయ కలయికకు దోహద పడిందని కొల్లూరు హైస్కూల్ 1975-76 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు అన్నారు. కొల్లూరు హైస్కూల్లో 1975 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశంలో వారు హై స్కూల్ పట్ల తమ భక్తి భావాన్ని ప్రదర్శిస్తూ ఈ పూర్వ విద్యార్థుల కలయికను హైస్కూల్లో తమకున్న అనుబంధాన్ని మరింతగా పెంచిందన్నారు. 50 వసంతాల ఈ ఆత్మీయ సమ్మేళనం పట్ల తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. వివిధ రకాలలో నిష్ణాతులైన వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అత్యంత ఆహ్లాద కరమైన వాతావరణంలో ఆత్మీయ సమ్మేళనం అనురాగాలతో నిర్వహించారు. ఆదివారం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటలు వరకు మన విద్యాలయం మన గురువులు మన మార్గదర్శకులు మన పాఠశాల మన స్నేహ శాలలో గత స్మృతులు గుర్తుతెచ్చుకొని కార్యక్రమాన్ని వర్ణించి ఆస్వాదించారని పూర్వ విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమాన్ని శివానంద్, శంకర శ్రీనివాసరావు, వేజెండ్ల సీతారామయ్య, యార్లగడ్డ లక్ష్మీ శ్రీనివాసులు నిర్వహించారు.

## యుటిఎఫ్ మండలశాఖ నూతన కమిటీ ఏకగ్రీవం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండలశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సిఎస్ పురంలోని వి.ఆర్.నగర్ ప్రాధమిక పాఠశాల ఆవరణలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశం యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎన్.వెంకట రామయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా మండల నూతన కమిటీ అధ్యక్షుడుగా కందెర నాగరాజు, ప్రధానకార్యదర్శిగా కుండావెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులుగా ఎన్.వెంకట రామయ్య, సహాఅధ్యక్షుడు షేక్ చాంద్ బాషా, యం.సత్యవతి,కోశాధికారిగా బి.వి.ఎన్.రమేష్, మండల కార్యదర్శులుగా ఐ.కొండయ్య, జి.లక్ష్మీనారాయణ, జిల్లా కౌన్సిలర్లుగా వి.సాంబశివరావు, జె.వెంకటరావు, యం.వి. లక్ష్మమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నూతన కమిటీ కార్యవర్గాన్ని పలువురు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.




## విద్యార్థులకు విహారయాత్ర అభినందనీయం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: విద్యార్థులను ఉత్సాహపరిచే విధంగా విహారయాత్రలు చేపట్టడం అభినందనీయమని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ అన్నారు. ఆదివారం సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల విహారయాత్ర వెళ్లే బస్సులను బొబ్బూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసా బేగం అధ్వర్యంలో తీసుకువెళ్లి మల్లవరం ప్రాజెక్టు, కొత్తపట్నం నల్లూరి గార్డెన్, వల్లూరమ్మతల్లి దేవస్థానం సందర్శించారు. ఈ ప్రారంబ కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, పఠాన్ ఖాజా, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 37వ డివిజన్‌లో టిడిపి నేతలు సమావేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆదేశాలనుసారం ఆదివారం 37వ డివిజన్‌లో డివిజన్ ప్రెసిడెంట్ మేడికొండ మోహన్ ఆధ్వర్యంలో డివిజన్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్లో ఉన్న ముఖ్య సమస్యలు, అభివృద్ధి పనుల గురించి మాట్లాడుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, 8 బూత్‌ల కన్వీనర్లు, కో కన్వీనర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోశయ్య ఇరుముడిలో టిడిపి నాయకులు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెంగపల్లి గ్రామానికి చెందిన కనిగిరి ఏఎంసి డైరెక్టర్ కూడలి రోశయ్య ఇరుముడి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కుందూరు నారాయణరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ గాయం కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్యలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు కార్యనిర్వాహక కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్- కూడలి అరుణ దశరథ, మండల నాయకులు దోసపాటి నరసయ్య, ఏపీటిఎఫ్ నాయకులు కుడారి రామ్మోహన్ రావు, మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ ఎండ్లూరి అశోక్, ముక్కు శ్రీనివాసరెడ్డి, గుడిపాటి గురు కృష్ణ, కుడారి కొండయ్య, పెద్దన్న, తదితరులు టిడిపి నాయకులు పాల్గొని స్వామివారికి పూల మాల అలంకరణ చేయడం జరిగింది.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## శబరిమల యాత్రకు బయలుదేరిన స్వాములు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఆదివారం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణం నుండి మండలదీక్షలు ముగించుకుని అయ్యప్పస్వామి దర్శనానికి శబరిమలయాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా స్థానిక కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలోమాలధారణ స్వాములచే గణపతి వివిధ రకాల హెూమపూజలు నిర్వహించి అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి శరణు గోషల మధ్య ఇరుముడులు కట్టించుకుని వైభవంగా దేవస్థానం నందు ప్రదక్షిణలు చేసి అనంతరం శబరిమల బయలుదేరి వెళ్లారు. అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం సందర్భంగా దేవస్థానం ఆవరణ భక్తులు కుటుంబసభ్యులు అభిమానులతో సందడి నెలకొన్నది.



## అనన్య ఓణీల వేడుకలో ఎమ్మెల్యే మాలకొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం దేశాయిపేట గ్రామంలో చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వెంగళ భరత్ – శ్రీమతి బ్రహ్మణి దంపతుల కుమార్తె చి. అనన్య ఓణీల వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, ఆయన సతీమణి మద్దులూరి బాలకొండమ్మ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అలాగే చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## జీవనోపాధికి టిఫిన్ బండి ఏర్పాటు

ఒంగోలు, మేజర్‌న్యూస్: సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష ఆధ్వర్యంలో ఒంగోలు 60 అడుగుల రోడ్డు సత్యనారాయణపురంలో నివాసముంటున్న షహనాజ్ జీవనోపాధికి 98 ఫ్రెండ్స్ ఫౌండేషన్ సహకారం తో టిఫిన్ బండి ని ఈరోజు సూర్య శ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ ప్రారంభించారు. ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష మాట్లాడుతూ షహనాజ్ ఆర్థికంగా ఇబ్బంది పడుతుంది జీవనోపాధికి టిఫిన్ కు తోపుడుబండి ఏర్పాటు చేయమని మా ట్రస్ట్ ను ఆశ్రయించింది వెంటనే ఆమెజీవనోపాధికి దాతల సహకారంతో తో ఈరోజు టిఫిన్ బండి ఏర్పాటు చేశామని దీని ద్వారా ఆమె కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనోపాధి పొందాలని కోరారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరముల నుంచి సూర్య శ్రీ ట్రస్ట్ ఎంతో మంది పేదలకు జీవనోపాధికి పేద విద్యార్థులకు ఫీజులకు ఆర్థికంగా అండగా ఉందని తెలిపారు.

## పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసిన బాలకృష్ణ



వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బాలకృష్ణ ఆదివారం విజయవాడలో పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సహకారంతో నియో జకవర్గంలో పంచాయతీరాజ్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని బాలకృష్ణ తెలిపారు.

# పండుగలా పూర్వవిద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో 1974..1979 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం పండుగను తలపించే విధంగా అత్యంత కమనీయంగా జరిగింది. ఉదయం ఎనిమిది గంటలకు కార్యక్రమం వందేమాతరం గీతాలాపనతో ప్రారంభమైంది. అనంతరం జాతీయ పతాకాన్నీ డాక్టర్ గోగినేని వెంకటసుబ్బయ్య ఆవిష్కరించారు. జ్యోతి ప్రజ్వలన డాక్టర్ సీతాకుమారి చేశారు. అనంతరం ప్రముఖుల విగ్రహాలకు మరియు చిత్రపటాలకు పూలమాలతో పలువురు సత్కరించారు. మహమ్మద్ తజ్మల్ సభా ప్రాముఖ్యతను ఉదహరిస్తూ సభను గురించి ప్రసంగించారు. గత 46 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత జరుగుతున్న కలయికకు స్వాగతం పలుకుతూ పి వీ ఏ పద్మనాభం కేకును కట్ చేశారు. విశ్రాంత ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ కుందేటి సాయిబాబు స్కూల్ ఫోటోను ఆవిష్కరిం చారు. చల్లా వెంకటేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, తాజ్మహల్, రమేష్ నాయుడు లు పూర్వ విద్యార్థుల గుర్తులు మరియు వారి సమాచారంతో రూపొం దించిన సావనీరును ఆవిష్కరించారు. అనంతరం వారి వారి సందేశాలను సభ ముందు ఉంచారు. ఎం సత్యనారాయణ, గతంలో పరమపదించిన వారి గురువులు మరియు పూర్వ విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించే తీర్మానాన్ని ప్రవేశపెట్టి సభ రెండు నిమిషాలు మౌనం పాటించే విధంగా తీర్మానం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థుల పరిచయ కార్యక్రమం ప్రారంభమైంది. తేలప్రోలు వాసుదేవ మూర్తి తమ బాల్యం గుర్తులను ఆవిష్కరింప చేశారు. చందులూరి రామకోటేశ్వరరావు మనలను ప్రభావితం చేసి మార్గ నిర్దేశకులు గా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల జ్ఞాపకాలను తెలియజేస్తూ ఆయన ప్రసంగం చేశారు. మే డతాటి వెంకటకృష్ణారావు పూర్వ విద్యార్థి ప్రస్తుత పాఠశాల ప్రధానో పాధ్యాయులు చందులూరి ని గురించి ప్రసంగిం చారు. అనంతరం ప్రణవానంద తన ప్రసంగంలో గురువందనాన్ని గావించారు. అనంతరం పలు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం గావించారు. లక్కీ దీపులను అందించారు. తెలుగు సినీ దర్శకులు, నటులు పురం రాధాకృష్ణ ఈ పాఠశాల పూర్వ విద్యార్థి కావటం విశేషం. ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయికతో, ఆట, పాటలతో పాఠశాల ఆవరణ కోలాహలంగా రూపొందింది. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి చివరలో గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమా లను తూనుగుంట్ల రమేష్, తూనుగుంట్ల మల్లికా ర్జునరావు (చినబాబు), పెనుమర్తి పద్మ నాభం, చందులూరి రామకోటేశ్వర రావు, అన్నవరపు సుబ్బా రావు మాచర్ల నాగేశ్వరరావు, ఆకురాతి కోటి నాగులు, తేలప్రోలు వాసుదేవ మూర్తి లు ఆద్యంతం పర్యవేక్షించారు.

## రోశయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే బిఎన్ నివాళి



సంతనూతలపాడు, మేజన్ న్యూస్: మండలంలోని పి.గుడిపాడు పంచాయతీ పరిధిలోని బోడపాలెంకు చెందిన బండ్ల రోశయ్యకు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ తదితరులు ఘన నివాళులర్పించారు. గుడిపాడు అంబేద్కర్ నగర్ నందు జరిగిన ఒక కార్యక్రమంలో రోశయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే విజయ్ కుమార్, పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షులు, సంతనూతలపాడు సిండికేట్ రైతు సొసైటీ డైరెక్టర్ మల్లవరపు రామకృష్ణారెడ్డి, టిడిపి నాయకులు మార్పుడి జనార్దన్, తుళ్లూరు కృష్ణ, కోతి కోటేశ్వరరావు, ఎస్. కొండలరావు, సిహెచ్. చేజర్లయ్య, అట్లూరి అశోక్, మాజీ సర్పంచ్ ఏ.సరోజిని, మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ టి.సంతోష్, సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు, తదితరులు రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. రోశయ్య కుమా రుడు బండ్ల మహేష్ బాబు, వారి కుటుంబీకులు మాధవ్, కిరణ్, కొండలరావు, ఆదినారాయణ ఈ కార్యక్రమంలో ఆయనకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## గంటా లక్ష్మారెడ్డికి టిడిపి నాయకులు నివాళి



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండలంలోని హనుమంతునిపాడు గ్రామానికి చెందిన గంటా లక్ష్మారెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు ఆయన మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మండలం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కుందురు నారాయణరెడ్డి, గంటా శ్రీనివాస రెడ్డి(బెంగుళూరు) ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు మండల కార్యనిర్వాహక కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య, గంటా ఆదినారాయణ రెడ్డి, గంటా హరనాథ్ రెడ్డి గంటా రవీంద్ర రెడ్డి కొప్పుల బాలి రెడ్డి, గంటా పెద్దిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వేటపాలెం జట్టు ఘన విజయం

వేటపాలెం, మేజర్‌న్యూస్: పేరాలలో ఆదివారం నిర్వహించిన ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేసింది. ఈ ఫైనల్ పోరులో వేటపాలెం, చీరాల జట్లు హెూరాహెూరీగా తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో వేటపాలెం జట్టు 2–0 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది. మ్యాచ్ ప్రారంభం నుంచే ఇరు జట్లు దూకుడుగా ఆడుతూ గెలుపుపై పట్టుదలతో పోరాడాయి. అయితే వేటపాలెం జట్టు ఆటగాళ్లు సమన్వయంతో చక్కటి ఆటతీరును ప్రదర్శిస్తూ ప్రత్యర్థిపై ఆధిపత్యం సాధించారు. వేటపాలెం జట్టు తరఫున అమిర్, భరత్ చెరో గోల్ చేసి జట్టు విజయానికి కీలకంగా నిలిచారు. చీరాల జట్టు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ గోల్ సాధించడంలో విఫలమైంది. మ్యాచ్ ముగిసిన అనంతరం వేటపాలెం జట్టు ఆటగాళ్లను అభిమానులు ఘనంగా అభినందించారు. ఈ విజయంపై వేటపాలెం క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆటగాళ్లపై ప్రశంసల వర్షం కురిపించారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం స్వామివారి అభిషేకం విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో నెలకొల్పి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజనరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూల విరాట్టును ఇతర దేవతా మూర్తులను పట్టువస్త్రా లు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించి తీర్ధప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవర ణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామి వారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం దేవస్థానం వారు దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఇఓ శ్రీగిరిరాజనరసింహాబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు జిల్లెళ్ల విష్ణునారాయణరెడ్డి, జిల్లెళ్ల లక్ష్మీనారాయణరెడ్డి బ్రదర్స్ కుటుంబసభ్యులు, పలువురు ప్రముఖులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## కాపునాడు పట్టణ అధ్యక్షులుగా కాశీవిశ్వనాథం



పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణ కాపునాడు అధ్యక్షుడిగా వెలుగోలు కాశి విశ్వనాథం నియమితులయ్యారు. ఒంగోలు కాపునాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కాపునాడు అధ్యక్షుడు పోగుల మల్లికార్జునరావు వెలుగోలు కాశీవిశ్వనాథంకు నియామకపత్రం అందజేశారు.పట్టణ కాపునాడు అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన కాశీ విశ్వనాథ్ కాపు సమాజం అభివృద్ధి, ఐక్యత, స్వాభిమానాన్ని మరింతగా పెంపొందించే దిశగా కట్టుబడి పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాపునాడు కార్యకలాపాలను పట్టణ స్థాయి నుండి బలోపేతం చేయడానికి, యువత భాగస్వామ్యాన్ని పెంచడానికి, సమాజానికి అవసరమైన సేవలు అందించడానికి కాశీ విశ్వనాథ్ నాయకత్వం ఉపయోగపడుతుందని ఆశిస్తున్నామన్నారు.పట్టణ కాపునాడు అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన వెలుగోలు కాశీ విశ్వనాథ్ పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ దాసరి పిచ్చయ్య నాయుడు, జిల్లా యువజన అధ్యక్షులు బండారు సురేష్, ఉపాధ్యక్షులు చెంగలశెట్టి సుధాకర్, గారా నారాయణ, ఒంగోలు నగర మహిళా అధ్యక్షురాలు నగుబోతు నిర్మల, తోట కృష్ణవేణి, లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సమావేశం



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం తల్లిదండ్రుల సమావేశాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ సమావేశానికి భారీ సంఖ్యలో తల్లిదండ్రులు హాజరయ్యారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టులు పరిశీలించి, మార్కులు తెలుసుకున్నారు. కళాశాల ప్రగతిపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ, కళాశాల అభివృద్ధికి మరింత దోహదపడేందుకు పలు విలువైన సూచనలు, సలహాలను అందించారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.వి. రమణ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి విద్యా వ్యవస్థను పొదిలిలో అందుబాటులోకి తెచ్చింది కేవలం శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల మాత్రమేనని స్పష్టం చేశారు. విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.డైరెక్టర్ వై. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ యొక్క విలువైన సహకారాన్ని, సలహాలను అందించాలని కోరారు. ముఖ్యంగా రాబోయే రోజులలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా డిజిటల్ విద్యా విధానానికి శ్రీకారం చుడుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. 2024-25 బ్యాచ్‌లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. వారికి శాలువాలు కప్పి, అధ్యాపకుల ద్వారా మెమెంటోలను అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు మేడ కుమార్, భవనం శ్రీనివాస్ రెడ్డి, జి మహేష్, జి హేమంత్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానం వేదికగా లాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. అయ్యప్ప మాలధారణ స్వాములతో పాటు ఇతర సకల మాలధారణ దీక్ష తీసుకున్న స్వాములకు భక్తిశ్రద్ధలతో అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. లాల్ ఫౌండేషన్ నిర్వాహకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ కులమత భేదాలు లేకుండా మనమందరం ఒక్కటే అనే గొప్ప సందేశాన్ని చాటిచెప్పడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది దీక్షా స్వాములు పాల్గొన్నారు.మాలధారణ స్వాములు మాట్లాడుతూ, అయ్యప్ప దీక్ష స్వాములతో పాటు సకల మాలధారణ దీక్ష స్వాములందరికీ సమానంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లాల్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. ఈ చర్య తమలో మరింత ఐక్యతను పెంపొందిస్తుందని వారు పేర్కొన్నారు. ఫౌండేషన్ యొక్క ఈ సామాజిక-సేవా కార్యక్రమాన్ని భక్తులు మరియు స్థానికులు ఎంతగానో ప్రశంసించారు.

# సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి






### సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: సిఐటియు అఖిల భారత 18వ మహాసభల సందర్భంగా సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సదస్సు పంగులూరు కృష్ణయ్య భవనం వద్ద నుగ్గు శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నంలో జరగటం మన రాష్ట్రానికి గర్వకారణం స్వాతంత్ర ఉద్యమ వారసత్వంలో పుట్టి కార్మికవర్గ ఆశయానికి అంకితమైనది సిఐటియు అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రధాన కేంద్రమైన విశాఖ ఈ మహాసభకు వేదికగా దేశం నలుమూలల నుంచి కాకలదీరిన కార్మిక నాయకులు పాల్గొంటారు. దేశవ్యాప్తంగా యావత్తు కార్మికవర్గాన్ని ఐక్యపరచడం సిఐటియు ఆశయం కార్మిక కర్షక ఐక్యతతో పెట్టుబడిదారీ విధానాన్ని కూల్చి కార్మిక రాజ్యాన్ని స్థాపించడం సిఐటియు లక్ష్యం ఈ ఆశయ సాధన ద్వారానే కార్మిక వర్గం నేడు ఎదుర్కొంటున్న సర్వ సమస్యలను పరిష్కరిస్తుందని అన్నారు. గత 11 సంవత్సరాల నుంచి కేంద్రంలోని బిజెపి మోడీ, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నా యని బిజెపి హిందూ మతోన్మాదం రెచ్చగొట్టి ప్రజల్లో చీలికలు తెచ్చేపాలన సాగిస్తుందని రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తుందని పచ్చి కార్మిక వ్యతిరేక విధానాల్లో అమలుచేస్తుందని పెట్టుబడు దారుల దోపిడీకి అడ్డంగా ఉన్న కార్మిక చట్టాలు మార్చి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలకు ఈ మహాసభలు వేదిక కానందుని సందర్భంగా మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అటు కార్మిక వర్గ, రైతాంగం దోపిడీకి గురవుతున్నారన్నారు. సిఐటియు జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ డిసెంబర్ 15 న మహాసభలు జయప్రదం కోసం జెండా ఆవిష్కరణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు జి.అప్పల్ నాయుడు, కనకరాజు, తాళ్లూరు శ్రీను ప్రభుదాసు, ఏడుకొండలు రైతు సంఘం మండల కార్యదర్శి బెజవాడ శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సురేష్, రామారావు, కొండయ్య, వెంకటేశ్వర్లు నరసింహారావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురంను జిల్లా చేయడం అభినందనీయం

పొదిలి, మేజర్‌న్యూస్: వెనుకబడ్డ ప్రాంతమైన మార్కాపురంను జిల్లా చేయడం అభినందనీయమని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. మార్కాపురంను జిల్లాగా ప్రకటించడం పట్ల ఆదివారం పొదిలి నగర పంచాయతీ మాదిరెడ్డిపాలెంలోని మాజీ మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిలు తమ మాటకు కట్టుబడి మార్కాపురంను జిల్లా చేశారన్నారు. దీంతో వెనుకబడ్డ మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పట్టణ మండలం, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# 12వ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలి

### బిటిఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బహుజన టీచర్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా కౌన్సిల్ సమావేశం నగరంలోని సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ



సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు మాట్లాడు తూ 12వ పిఆర్‌సి కమిషన్ వెంటనే నియమించాలని, 30 శాతం ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రకటించవలసిన పిఆర్‌సి జాప్యం వల్ల ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మేడ బలిమి మునలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిఏ బకాయిలు, నాలుగు సంవత్సరాల క్రితం పెట్టిన సరెండర్ లీవులు ఇంత వరకు మంజూరు కాలేదని ఇప్పటికైనా మంజూరు చేయాలని ఆయన కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏల్చూరు మాధవరావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కల్లగుంట మోహన్‌రావు, రాష్ట్ర నాయ కులు డిమాల్యాద్రి ఎల్ ఆంటోనీ, కట్టా రమేష్, మందిరాల శరత్ చంద్రబాబు, పారాబత్తైన జాల రామయ్య, చల్లా నరసింహారావు, సిహెచ్ చిన్న వెంగయ్య, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఎస్ఐ వి.సుధాకర్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన కొత్త పట్నం పెట్రోల్ బంక్ దగ్గరలో ఆదివారం వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై అపరాధ రుసుం విధించడం జరిగిందని తెలియజేశారు. త్రిబుల్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని యువత తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ గమ్యం చేరుకోవాలని వాహనదారులకు తెలియజేశారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి నడిపించరాదని తెలియజేశారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఎక్కువ స్పీడ్‌గా వెళ్లకుండా స్లోగా వెళ్లాలని వాహనదారులకు తెలియజేశారు.





## గంగమ్మకు ప్రత్యేక పూజలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగ భవాని అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి పూజారి మెట్టెల బాలరాజుయాదవ్ అమ్మవారిని పట్టు వస్త్రాలతో నిమ్మకాయల దండలతో పూలదండలతో ప్రత్యేక అలంకరణ చేశారు, ఆలయ అర్చకులు కామేశ్వర్ శర్మ ప్రకాష్ రావు పంతులు అమ్మవారిని కుంకుమ, పసుపుతో విశేష పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు అమ్మవారికి పొంగల్‌పెట్టి ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## దళితనేత అరుణ్‌దీప్‌కు అంబేద్కర్ విశిష్ట సేవా రత్న అవార్డు



కంభం, మేజర్‌న్యూస్: ఆదివారం గుంటూరులో మాల మహాసభ మాల మాలమహానాడు సంయుక్తంగా నిర్వహించిన మాలల ఆత్మీయ కలయిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మల్లెల వెంకటరావు అధ్యక్షతన గోళ్ళ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా జరిగింది. రాష్టంలో గత 18 సంవత్సరాల కాలంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అంబేద్కర్ చిత్ర పటాలను ఉచితంగా అందిస్తున్నందుకు గానూ కంభం పట్టణ నివాసి దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యకులు అయిన అరుణ్ దీప్ చింతలకు మాజీ హోమ్ మినిష్టర్ మేకతోటి సుచరిత, ప్రస్థుత ఎస్సీ మాల కార్పోరేషన్ చైర్మన్ డా.పి.విజయ్ కుమార్ చేతుల మీదుగా డాక్టర్ అంబేద్కర్ విశిష్ట సేవా రత్న అవార్డు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్టం నలుమూలల నుంచి అంబేద్కర్వాదులు భారీ ఎత్తున హాజరు అయ్యారు. అరుణ్ దీప్‌కు అవార్డు రావడం వల్ల పలువురు ఆయనను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు తరలిరండి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో జరగబోవు అటల్ మోదీ సుపరిపాలన బస్సు యాత్రను, మాజీ ప్రధాని వాజ్పయ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అటల్ ఆశయం మోది తో సాధ్యం నినాదంతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఆధ్వర్యంలో జరగబోవు కార్యక్రమంలో బిజెపి జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు రాష్ట్రవైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, రాష్ట్ర 20 సూత్రాల అమలు పథకం చైర్మన్ లంకా దినకర్ జిల్లాలోని ఎన్డీఏ ఎంపీలు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, బిజెపి, టిడిపి, జనసేన నాయకులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ఎన్డీఏ, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. నేడు మధ్యాహ్నం ఒంటి గంటకి మార్కాపురం బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయం దోర్నాల బస్టాండ్ వద్ద నుండి వాహనాలు బయలుదేరటం జరుగుతుందని పివి కృష్ణారావు ప్రకటనలో తెలిపారు.

# సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

**ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు**



తాళ్లూరు, మేజర్ న్యూస్: మండలంలోని గ్రామాల్లో పంచాయతీ అధికారులు త్రాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు గ్రామ సర్పంచ్‌తో సమన్వయం చేసుకుని ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులందరూ కలిసి పని చేయాలని అని ఆయన అన్నారు. జడ్పీటీసీ మారం వెంకట రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శిలు, సర్పంచ్‌లతో మాట్లాడి వారికి జీతాలు ఇచ్చే విధముగా చూడాలని ఆయన అన్నారు. వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగు నీరు సమస్య లేకుండా చూడాలని ఆయన అన్నారు. ఎంపీడీఓ పి.అజిత మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిలు సర్పంచ్‌లతో సమన్వయం చేసుకుని పని చేయాలి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు గొంది రమణారెడ్డి, వి.సుబ్బయ్య, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఏంఈఓ జి.సుబ్బయ్య, ఏవో బి.ప్రసాద రావు, ఏపిఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బలిజ సంఘం అధ్యక్షులు ప్రమాణ స్వీకారంలో అప్పిశెట్టి



గిద్దలూరు, మేజర్ న్యూస్:పట్టణ బలిజ సంఘం నూతన అధ్యక్షులు కమతం శ్రీనివాసులు ప్రమాణ స్వీకారంలో భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ పాల్గొనడం జరిగింది. సంఘము అధ్యక్షుని పట్టణ బీజేపీ అధ్యక్షులు సన్మానించగా సంఘం అధ్యక్షులు బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్‌ను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్‌శంకర్ మాట్లాడుతూ సంఘానికి ఎల్ల వేళల తన సంపూర్ణ సహకారము ఉంటుంది అని సంఘం కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి ఉపయోగప డడం చాలా సంతోషం అని తెలియ చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో దుత్త బాల ఈశ్వరయ్య, ఆర్‌డి రామకృష్ణ, పుట్టా బాల కృష్ణ, జనసేన రాచర్ల మండల అధ్యక్షుడు గొణుగుట్ల నరసింహులు ప్రధాన కార్యదర్శి, కుప్ప రంగ సాయి, మాజీ జడ్పిటిసి, టీడీపీ సీనియర్ నాయకులు, డాక్టర్ కిషోర్, పుట్టా మహేష్ ట్రెజర్, రాచ బాలుడు,గుర్రాల మల్లి, పసుపు లేటి శ్రీనివాసులు, ముద్దర్ల శ్రీనివాసులు అంగం వాసు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్యశిబిరం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడులోని సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం విజయవాడ స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హెచ్.సి.జి ఎమ్మెన్నార్ ఒంగోలు క్యాన్సర్ సెంటర్ వారి పర్యవేక్షణలో సంయుక్తంగా సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన మెగా వైద్య శిబిరంలో 340 మంది రోగులకు చికిత్సలు అందించారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని సంతనూతలపాడు తాహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణరెడ్డి ప్రారంభించారు. సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, ఎన్నారై పాతూరి సంపత్ పర్యవేక్షణలో వారి తండ్రి పాతూరి గోవిందయ్య జ్ఞాపకార్థం దాత ఎన్నారై వేజెండ్ల అనిల్ కుమార్ సహకారంతో నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరాన్ని సేవా సంకల్ప్ ట్రస్టు చైర్మన్ శనగల వెంకటరమణ, ట్రస్ట్ వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి, సెక్రెటరీ చివుకుల రాంగోపాల్, జాయింట్ సెక్రెటరీ కె. వెంకటేశ్వర్లు తదితరులు పర్యవేక్షించారు. సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సేవాసంకల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలపై తాహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డి తదితరులు తమ ప్రసంగాల్లో అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు షేక్ హసీనా బేగం, కొప్పోలు శీను, సిహెచ్.చంద్రావతి, వేమా కవిత, ఎస్.ధనలక్ష్మి ఎస్. అరుణ, బి.సుధారాణి, ఎస్. మల్లారెడ్డి, కె.ఆంజనేయులు, జయ రావు, మేళం శీను, ఆర్.జార్జి, మహిళా నాయకురాలు ఎన్.మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

# దివంగత కందుల నాగార్జునరెడ్డి జయంతి వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: కంభం మాజీ శాసన సభ్యులు స్వర్గీయ కందుల నాగార్జున రెడ్డి విగ్రహాలకు కంభం వైజంక్షన్, బెస్తవారిపేట ఫ్లైఓవర్, కలుజువ్వల పాడు వద్ద వున్న 3 విగ్రహాలకు పూల మాలలు వేసిన అభిమానులు, రాజకీయ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకలలో పాల్గొన్న అభిమానులు నాగార్జునరెడ్డి ఈ ప్రాంతానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు కంభం సర్పంచ్ పలనాటి బోడయ్య, మార్కాపురం జిల్లా సాధనసమితి అధ్యక్షులు దేవిరెడ్డి నాగేంద్రుడు, ఉపాధ్యక్షులు కాకర్ల ఆదినారాయణరెడ్డి, ప్రచార కార్యదర్శి వాడపల్లి రమణ, మాజీ ఎంపీపీ రవి యాదవ్, విద్యావేత్త కంచర్ల తిరుపతయ్య గౌడ్, శర్మ, రామచంద్ర రెడ్డి, నరాల చిన్నరెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, ఇంద్రసేనారెడ్డి, గ్యాస్ శేఖర్, పల్లవ నారాయణ, చెన్న కృష్ణ, గుంటయ్య, రమేష్, వెంకటేశ్వర్ రెడ్డి, కొండ రెడ్డి తదితరులు పాల్గొని ప్రజలకు అల్పాహారం అందజేశారు.



## నేడు కలెక్టరేట్‌లో 'మీకోసం' సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు కలెక్టరేట్‌లో జరిగే 'మీకోసం' కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పత్రికా ప్రకటన ద్వారా కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్నిశాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## సిఐటియు 18వ మహాసభలు జయప్రదం చేయాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) 18వ అఖిలభారత మహాసభలు ఈనెల 31నుండి 2026 జనవరి 4 వరకు విశాఖలో జరుగుతున్న సందర్భంగా ఆల్ ఇండియా సిఐటియు కమిటీ నిర్ణయం మేరకు డిసెంబర్ 15న ప్రతి ఒక్క సిఐటియు సభ్యులు ఇళ్లపై, గ్రామాలు, పట్టణ కేంద్రాల్లో జెండా ఆవిష్కరణ చేయాలని నిర్ణయించిన సందర్భంగా ఆదివారం వెలిగండ్ల మండలం రామలింగాపురం సెంటర్లో సిఐటియు జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ మండల ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మల్లెల రాణి ఆవిష్కరించారు. ఈ మహాసభలు దృష్ట్యా జనవరి 4న లక్షలాది కార్మికవర్గంతో విశాఖ ఆర్కే బీచ్‌లో బహిరంగ సభ జరుగుతుందని, ఈ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ఉద్యోగ, కార్మిక, మేధావులు, ప్రజలు, రైతాంగం అందరూ హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల నాయకత్వ బాధ్యులుకాకర్ల నాగేశ్వరి, రాయల రమాదేవి ,వై జయకుమారి,తగరం దేవరాజు, కాకర్లధనలక్ష్మి పాల్గొన్నారు.

## సనాతన బోర్డు ఏర్పాటు చేయాలి



త్రిపురాంతకం, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో శ్రీమత్ బాలా త్రిపుర సుందరిదేవి ఆలయాల దగ్గర త్రిబుల్ కే ట్రస్టు నందు సనాతన బోర్డు సాధనకై సాదు సంత్ పరిషత్, త్రిపురాంతక క్షేత్ర పరిరక్షణ విభాగ్ ఆధ్వర్యంలో సాధుసంతులు హిందూ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సాదు సంతు పరిషత్ అధ్యక్షులు శ్రీ త్రిపుర భైరవేశ్వరానంద స్వామి, త్రిపురాంతకం క్షేత్ర పరిరక్షణ విభాగ్ ఆధ్యక్షులు యామార్తి ధనుంజయ రావుల ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుండి స్వామీజీలు మటపీఠాధిపతులు మాతాజీలు హాజరయ్యారు. హిందూ సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ హిందూ సాధుసంతు పరివార ఆధ్వర్యంలో జరిగిన సమావేశం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులకు, సాదు సంతులకు దేవాలయాలలో టిక్కెట్టు తీసుకొనిదే దేవుడు దర్శనం ఇచ్చే పరిస్థితి లేదని వారు విమర్శించారు.